అనుదినం.. జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
9th August 01 to 31
నవతెలంగాణ 2015-2024 ANNIVERSARY CELEBRATIONS
వార్షికోత్సవం
ప్రత్యేక సంచిక
గురువారం | 12 సెప్టెంబర్ - 2024 | నిజామాబాద్-కామారెడ్డి
www.navatelangana.com



జలం.. పుష్కలం

- పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరిన ఎస్సారెస్పీ, నిజాంసాగర్
- సాగునీటికి ఢోకాలేదు
- కళకళలాడుతున్న చెరువులు, కుంటలు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు



నవతెలంగాణ-నిజాంసాగర్

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ప్రాజెక్టులతో పాటు చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. కాగా ఉత్తర తెలంగాణ వరప్రదాయిని ఎస్సారెస్పీతో పాటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు సాగునీటి అవసరాలు తీర్చే నిజాంసాగర్ ప్రాజెకు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరాయి. దీంతో రానున్న రబీ సీజన్‌తో పాటు వచ్చే ఖరీఫ్ సీజన్‌కు సైతం సాగునీటికి ఢోకా లేదని ఆయకట్టు పరిధిలోని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు ప్రాజెక్టులు సైతం పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరడంతో గేట్లు ఎత్తి దిగువకు సైతం నీటిని విడుదల చేసిన విషయం విధితమే.

వర్షాకాలం ప్రారంభం నుంచి ఆశించిన మేర వర్షాలు కురవకపోవడంతో వరి సాగు ప్రశ్నార్థకంగా మారింది. దీంతో నారు వేసిన వారు సైతం పలువురు నాట్లు వేయకుండా వదిలేసిన పరిస్థితులు నెలకొన్నాయి. అయితే ఎట్టకేలకు ఇటీవల భారీ వర్షాలు కురవడంతో ఉమ్మడి జిల్లాలో ప్రాజెక్టులతో పాటు చెరువులు, కుంటలు పూర్తిస్థాయిలో నిండాయి. గత ఎండాకాలంలో బోసిపోయి కనిపించిన సాగునీటి ప్రాజెక్టులు అడపదడప వచ్చిన వర్షాలతో వర్షనీరు వచ్చిన గత నెల ఆగస్టు వరకు పూర్తిస్థాయిలో నిండుకోలేదు. గత వారం కింద రెండు రోజులు కురిసిన భారీ వర్షాలకు తోడు.. ఎగువ నుంచి వచ్చిన వరదల కారణంగా ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. పూర్తిస్థాయిలో నిండుకోవ డంతో అదనంగా వచ్చే నీటిని కిందకు వదులుతున్నారు. ప్రాజెక్టులకు తోడు స్థానిక నీటి వనరులైన చెరువులు, కుంటలు సైతం అలుగు పారుతున్నాయి. మిగతా 2లో..

రాంగ్‌రూట్లో వెళ్లి ప్రమాదాల బారిన పడొద్దు

- డిచ్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.మల్లేష్

నవతెలంగాణ-డిచ్‌పల్లి



రాంగ్‌రూట్‌లో వెళ్లి ప్రమాదాలబారిన పడొద్దని డిచ్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.మల్లేష్ సూచించారు. నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. 'సర్కిల్ పరిధిలో ఇందల్వాయి, జక్రాన్‌పల్లి, డిచ్‌పల్లి మండలాలు సైతం నేషనల్ హైవే రోడ్డు పరిధిలో ఉన్నాయి. ఎక్కువగా మోటారు వెహికల్ నడిపేవారు ప్రమాదాలకు గురి అవుతున్నారు. రాంగ్ రూట్లో వెళ్లకూడదని ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. చాలావరకు రాంగ్ రూట్ వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున ప్రజలు ఐదు నిమిషాలు ఆలస్యమైనా వెళ్ళవచ్చు కానీ ప్రమాదానికి గురై హాస్పిటల్ పాలుకావడం, కుటుంబానికి దూరమై ప్రాణం నష్టం కాకుండా చూసుకోవాలి. సైబర్ నేరాలు జరగడానికి ముఖ్య కారణం అత్యాశ, ఆశ అని, ఎవరో తెలియని వారికి డబ్బులు చెల్లించడం అనవసరమైన లింకులు ఓపెన్ చేయడం ఆఫర్లు ఉన్నాయని ఆన్లైన్లో తెలియని వ్యక్తులతో లావాదేవీలు చేయకూడదు. చదువుకున్న వారు కూడా ఇలాంటి వాటికి గురి అవుతున్నారు. మైనర్ అమ్మాయిలు సోషల్ మీడియా వంటి వాటికి దూరంగా ఉండాలి. చదువుపై దృష్టి పెట్టి ఉన్నత స్థాయికి ఎదగాలి. ఎవరిని అమాయకంగా నమ్మి సొంత విషయాలు చెప్పకూడదు. తల్లిదండ్రులు తమ పిల్లలని ముఖ్యంగా యువకులను ఇంట్లో ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. ఎవరితో తిరుగుతున్నారు చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా రాత్రి సమయాల్లో బయట తిరగకుండా చూసుకోవాల్సిన ప్రధమ బాధ్యత ఇంట్లో వారిది.

సైబర్ క్రైమ్ అవేర్నెస్‌ను సామాజిక బాధ్యతగా తీసుకోవాలి

- కుటుంబ సభ్యులకు సైబర్ క్రైమ్స్‌పై వివరించాలి
- నిజామాబాద్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నరహరి

నవతెలంగాణ-కంఠేశ్వర్

సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, అవగాహన సామాజిక బాధ్యతగా ప్రతి వాళ్లు తీసుకోవాలని ఇంట్లో కుటుంబ సభ్యులకు కూడా సైబర్ క్రైమ్స్ పట్ల వివరించాలని నిజామాబాద్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నరహరి తెలిపారు. ప్రజలకు ముఖ్యంగా గుర్తుపెట్టుకోవాల్సిన అంశాలు నవతెలంగాణకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలియని కాల్స్ లిఫ్ట్ చెయ్యాల్సిన అవసరం లేదని, ఎవ్వరో తెలియని వ్యక్తి అకౌంట్ నెంబర్ ఇస్తే ఆ అకౌంట్‌కు డబ్బులు పంపొద్దని తెలియజేశారు. తెలియని లింక్స్ క్లిక్ చెయ్యొద్దని, తెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీకు లాభం/నష్టం ఉంది అంటే అస్సలు నమ్మొద్దని, అది సైబర్ నేరగాళ్ల పని అని తెలిపారు. బ్యాంకు పేరుతో వచ్చే కాల్స్ పొరపాటున నమ్మవద్దన్నారు. పిన్, పాస్వర్డ్, ఓటిపి అంటే అకౌంట్ కి గుండె లాంటివి మనకి తప్ప ఇంక్కొక్కరికి చెప్పవాల్సిన అవసరం లేదని అన్నారు. క్రెడిట్, డెబిట్ కార్డు వివరాలు ఎవ్వరితో చెప్పొద్దు(కస్టమర్ కేర్ అయినా సరే) అని వివరించారు. లోన్ యాప్స్‌లో లోన్ తీసుకుంటే ఫోన్‌లో ఉన్న కాంటాక్ట్ వాళ్ళని ఇబ్బందులు పెడతారని, అప్లికేషన్‌లో కాంటాక్ట్, గేలరీ పర్మిషన్ ఇస్తేనే లోన్ ఇస్తారని, లోన్ కట్టిన కూడా, మీరు లోన్ తీసుకునే ముందు ఫోన్‌లో ఉన్న కాంటాక్ట్స్ పర్మిషన్ ఇచ్చారని, వారందరిని హరస్ చేస్తారని తెలియజేశారు.



సిబిఐ, ఈడి, ఎన్‌సిబి, ఏసీబీ పేరుతో వచ్చే కాల్స్ అన్ని ఫ్రాడ్ కాల్స్ సిబిఐ/ఈడి/ఎన్‌సిబి/ఏసీబీలో పని చేసే అధికారులు ఎవ్వరికి ఫోన్ చెయ్యరని అన్నారు. వాట్సాప్ డిపిలో పోలీస్ ఆఫీసర్ పిక్ ఉండి మీకు కాల్స్ వస్తే అవ్వి ఫ్రాడ్ కాల్స్ అని అన్నారు. కొడుకు, కూతురు డ్రగ్స్, రేప్ కేసులో ఇరుక్కున్నారు.. అనగానే భయపడవద్దు అని , ఫోన్ ఆఫ్ చేసి వేరే ఫోన్‌తో మీ కొడుకు /కూతురు కి ఫోన్ చెయ్యండి. డబ్బు గురించి ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఇతర సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు, తక్కువ ధరకి వచ్చే ఆన్లైన్ ఆఫర్స్ ని, నమ్మవద్దు సైబర్ నేరస్తుల పని అని, ఆన్లైన్ అంటేనే మాయ ప్రపంచంగా గుర్తుపెట్టుకోవాలని అన్నారు. చాలా మంది తెలియని వ్యక్తుల టెలిగ్రామ్, వాట్సాప్ గ్రూప్స్‌లో జాయిన్ అవుతున్నారని, అందులో చాలా మందికి డబ్బులు వస్తున్నాయని డ్రా చేస్తున్నట్లు చూపిస్తారని, తెలియక ఇన్వెస్ట్ చేస్తున్నారని, మొదట కొంత ఇస్తాడని, లక్షరూపాయలు పెట్టగానే మాయం అవుతాడని అన్నారు. లక్షలు రావాలని అత్యాషకి వెళ్లి ఉన్నవి పోగొట్టుకుంటున్నారని, దయచేసి ఆలా చెయ్యొద్దు(ముఖ్యంగా జాబ్ చేస్తున్న వాళ్ళు) అని తెలిపారు.

జలం.. పుష్కలం

-మొదటిపేజీ తరువాయి

భారీ వర్షాల కారణంగా నది పరివాహక ప్రాంతాల్లో పంటలకు నష్టం జరిగినా.. నీటి వనరులు సమృద్ధిగా ఉండటంతో రానున్న రోజుల్లో పంటలకు మాత్రం ఉపయోగకరంగా మారనున్నట్టు అభిప్రాయం అవుతుంది. అక్టోబర్ నుంచి ప్రారంభమయ్యే ఖరీఫ్‌తో పాటు రబీ పంటలకు సైతం ఈ నీరు దోహదం చేయనుంది. ఉమ్మడి జిల్లాలో వర్షాధారం మీద ఆధారపడి పంటలు పండిస్తున్న రైతులు అధికంగా ఉన్న ఆయా సాగునీటి ప్రాజెక్టుల సైతం వారికి తోడుగా నిలుస్తున్నాయి. తాజాగా ఉమ్మడి జిల్లాలో భారీ వర్షాలు కురవడంతో నదులు వాగులు, వంకలు పొంగిపొర్లాయి. ఆయ నదులు, వాగులపై నిర్మించిన ప్రాజెక్టులలోకి భారీగా వరద నీరు భారీ గా వచ్చి చేరడంతో పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకున్నాయి. దీంతో అధికారులు అధికంగా వచ్చే నీటిని కిందకి వదిలేస్తున్నారు. ప్రాజెక్టులు నిండు కుండల మారడంతో పంటలకు ప్రయోజనం చేకూర్చనుంది.

నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు (17.802టీఎంసీల)కు గాను 1404.52 అడుగుల (17.108 టీఎంసీల) నీటి మట్టానికి చేరింది. దీంతో రానున్న రబీ సీజన్‌తో పాటు వచ్చే ఖరీఫ్ సీజన్‌కు సైతం మొత్తం ఉమ్మడి జిల్లాలో 1.30 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించనుంది.

ఉత్తర తెలంగాణ వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండటంతో ఉమ్మడి నిజామాబాద్‌తో పాటు ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలో ఆయకట్టు పరిధిలోని పంటలకు సాగునీరు అందివ్వనుంది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు (80.5 టీఎంసీలకు) గాను ప్రస్తుతం అదే స్థాయిలో నీరు నిల్వ ఉంది. ఈ ప్రాజెక్టు కింద ఖరీఫ్, రబీకి గాను సుమారు 24 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనుంది. దీంతో పాటు తాగునీటి అవసరాలు సైతం తీరుస్తుంది.

చెరువులు కుంటలతోనూ ప్రయోజనం

ప్రాజెక్టులతో పాటు చెరువులు, కుంటలు సైతం పంటల సాగుకు ఉపయోగపడుతున్నాయి. కామారెడ్డి జిల్లాలో సుమారు 1515 వరకు చెరువులు ఉండగా ఖరీఫ్, రబి సీజన్లో వాటి కింద సాగు అవుతున్న ఆయకట్టుకు ఉపయోగపడుతున్నాయి. స్థానిక రైతులు మోటార్ల ద్వారా నీటిని తీసుకుంటూ పంటల సాగుకు ఉపయోగించుకుంటున్నారు. కామారెడ్డి జిల్లాలో చెరువుల ద్వారా అధికంగా పంట సాగు అవుతుండగా నిజామాబాద్ జిల్లాలో ప్రాజెక్టుల ద్వారా ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది. చెరువులు కుంటలు నిండిపోవడం ద్వారా కేవలం పంటలకే కాకుండా పశువులకు సైతం తాగునీటికి ఉపయోగపడుతున్నాయి. చెరువులో నీళ్ల ఉంటే గ్రామాల్లోని చేతిపంపులు కూడా పనిచేసేందుకు ఆస్కారం ఉంటుంది. దానితో పాటు చెరువులు నిండితే మత్స్యకారులు చేపలు పెంచి వాటిని విక్రయించడం ద్వారా జీవనోపాధి అందుతుంది.

రబీకి ముందస్తుగా నారుమడులు సిద్ధం చేసుకోండి

టి. శ్రీనివాస్. చీఫ్ ఇంజనీర్ ఇరిగేషన్ కామారెడ్డి



ఉమ్మడి జిల్లాలకు వరప్రదాయని నిజాం సాగర్ ప్రాజెక్ట్. ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో నిండింది. ఖరీఫ్, రబి పంటలకు ఆలీ సాగర్ వరకు లక్ష 30 వేల ఎకరాల వరకు నీరు ఇవ్వడానికి ఎలాంటి ఇబ్బందులు లేవు. రైతులందరూ కూడా నవంబర్ లాస్ట్ వరకు రబి పంటకు నారుమడి వేసుకోవాలి. అయితేనే మార్చి లాస్ట్ వరకు పంటలన్నీ కూడా చేతికొస్తాయి. ఏప్రిల్‌లో ఎక్కువగా వడగండ్ల వాన వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దాని వలన పంటలన్నీ నష్టపోయే అవకాశం ఉంటుంది. మార్చ్ లో పంట చేతికి రాగానే మళ్లీ వర్షాకాలం అప్పుడు త్వరగా నారుమడులు వేసుకోవాలి. వర్షాలు లేట్ అయినా ఖరీఫ్ సాగు కోసం సైతం నిజాంసాగర్ నుంచి నుంచి నీటిని వదులుతాం.

నిజాన్ని నిక్కచ్చిగా తెలిపే పత్రిక నవతెలంగాణ

- యువజన సంఘాల మండల అధ్యక్షులు నవీన్ రాజ్

నవతెలంగాణ-నవీపేట్



నిజాన్ని కచ్చితంగా ప్రజలకు, ప్రభుత్వానికి తెలియజేయడంలో నవ తెలంగాణ పత్రిక నికార్సైన పాత్రను పోషిస్తుంది. సమా జంలోని అణగారిన వర్గాలకు అండగా ఉండే ఏకైక పత్రిక నవతెలంగాణ. 9 వసంతాలు పూర్తి చేసుకుని దశాబ్ద కాలంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా మునుముందు మరింత ప్రజా చైతన్య వారధిగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను.

ప్రజా సమస్యలకు ప్రాధాన్యత నిచ్చే పత్రిక

- కాంగ్రెస్ నాయకులు బుడ్డ సంజీవరెడ్డి

నవతెలంగాణ-నవీపేట్



ప్రజా సమస్య లపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నవ తెలంగాణ పత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. ప్రభుత్వ యంత్రాంగాన్ని నిత్యం మేలుకొల్పేలా అక్షర యజ్ఞం చేస్తున్న నవ తెలంగాణ పత్రిక భవిష్యత్తులో ప్రజల పక్షాన నిలుస్తూ మరింత అభివృద్ధి బాటలోకి వెళ్లాలని ఆకాంక్షిస్తున్నాను.

దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నిలబడుతున్న ఏకైక పత్రిక

- బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షులు సాయి కుమార్ గౌడ్

నవతెలంగాణ-నవీపేట్



సమాజంలో జరుగుతున్న దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నిలబడుతున్న ఏకైక పత్రిక నవ తెలంగాణ. అన్యాయానికి గురవుతున్న వారికి అండగా నిలుస్తూ న్యాయం కోసం కృషి చేస్తూ ప్రజా మన్ననలు పొందుతున్న పత్రిక దశాబ్ద కాలంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పాఠకులకు, పాత్రికేయులకు, సిబ్బందికి శుభాకాంక్షలు.

అగ్రగామి కంపెనీల గుళికలను మాత్రమే కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-ఆర్మూర్



వరి పంటలో కాండము తొలుచు పురుగు నివారణకు అగ్రగామి కంపెనీల గుళికలను మాత్రమే రైతులు కొనుగోలు చేయాలని పట్టణంలోని శ్రీ ఆదిత్య అగ్రో ఏజెన్సీస్ యజమాని చేపూర్ శ్రీధర్ బుధవారం తెలిపారు. రైతులు విరివిగా వాడే కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి అనే గుళికలు విపరీతమైన కొరత ఉండటం వల్ల మార్కెట్లోకి తక్కువ నాణ్యత ఉన్న కంపెనీల 4 జి గుళికలు వచ్చే ఆస్కారం ఉంది. కావున రైతు సోదరులు 4జీలో అగ్రగామి కంపెనీలు అయిన సుమిటోమో కెమికల్ ఇండియా లిమిటెడ్ లేదా ధనుకా ప్రైవేట్ లిమిటెడ్ లేదా కృషి రసాయన ఎక్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వారి గుళికలు మాత్రమే కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ సందర్భంలో రైతు సోదరులు ఏ కంపెనీ 4జి గుళికలు కొనుగోలు చేసినప్పటికీ తప్పకుండా షాపు యజమాని వద్ద నుండి రసీదు తీసుకోవాలని తెలిపారు.

సాంప్రదాయానికి ప్రతీక తీజ్

- అనాదిగా వస్తున్న సంప్రదాయాన్ని కాపాడుతున్న బంజారా బిడ్డలు
- పాశ్చాత్య సాంప్రదాయాన్ని లెక్కచేయని అడవి బిడ్డలు
- గిరిజన తండాల్లో అతిపెద్ద పండుగ తీజ్


తీజ్ వేడుకల్లో పాల్గొన్న గిరిజనులు


తీజ్ వేడుకల్లో బుట్టలతో యువతులు

నవతెలంగాణ-రామారెడ్డి

ప్రపంచవ్యాప్తంగా వెల్లివిరుస్తున్న పాశ్చాత్య సాంప్రదాయాన్ని లెక్కచేయకుండా, అనాదికాలంగా వస్తున్న సాంప్రదాయాన్ని బతికించుకోవడం తెలంగాణ ప్రత్యేకత. తెలంగాణలో బోనాలు, నాగోబా జాతర, సమాజంలో బతుకులు నేర్పే ప్రకృతి పండుగ బతుకమ్మ లాంటి ఉత్సవాలను ప్రతి సంవత్సరం ప్రజలు జరుపుకుంటున్నారు. గిరిజన తాండాల్లో ఉండే బంజారాలు ఆచారాలు, వేషధారణ, సంస్కృతి సంప్రదాయాలను బతికించుకుంటూ ప్రతి సంవత్సరం జూలై నుంచి సెప్టెంబర్ మాసం వరకు, ప్రతి బుధవారం మొదలుకొని మరుసటి గురువారం వరకు 9రోజులు గిరిజనులు అతి పెద్ద పండుగగా తీజ్ నిర్వహిస్తారు.

పూర్వం గిరిజన తండాల్లో వ్యాధులు, కలరా వచ్చి వందల సంఖ్యలో ప్రజలు చనిపోతుంటే తాండా పెద్దలు సమావేశమై.. సేవాలాల్ మహారాజ్, దండీమేర మాయడిలను, జగదాంబ మాతకు పూజించిన నుంచి తండాలు సుఖసంతోషాలతో ఉంటున్నారని, యువతీ యువకులకు మంచి పెండ్లి సంబంధాలు వచ్చాయని వారి నమ్మకం. అప్పటి నుంచి వస్తున్న ఈ సాంప్రదాయక పండుగనే తీజ్.

పెండ్లి కాని గిరిజన ఆడబిడ్డలు నియమనిష్ఠలతో, ఉపవాస దీక్షలతో ఈ పండగను ప్రారంభిస్తారు. ప్రారంభానికి ఒక రోజు ముందు రాత్రి గోధుమలను, శనిగలు నానబెట్టి, మరుసటి రోజు ఉదయాన్నే చీమలు తీసిన మట్టితో పాటు ఎండిన ఆవుపేడను కలిపి వెదురుతో అల్లిన ఓ కొత్త బుట్టలో వేసి, గోధుమలను బుట్టలో చల్లి, తండాలోని పెద్దమనిషి ఇంటివద్ద మంచే ఏర్పాటు చేసి దానిపై ఉంచుతారు. సాయంత్రం అక్కడే రేణి కొమ్మను నాటి, వాటి ముళ్లకు శనగలను తొడిగి గిరిజన సాంప్రదాయక ఆట "బోరెడీ తీజ్"ను నిర్వహిస్తారు. ఉపవాస దీక్ష చేపట్టిన యువతులు తొమ్మిది రోజులు పచ్చ కూరతో పాటు, మక్క గట్కను ఒక్కపూట మాత్రమే ఆహారంగా తీసుకుంటారు. రెండవ రోజు నుంచి ఎనిమిదో రోజు వరకు గోధుమలకు రోజు మూడు సార్లు వాగులు, బావులు, బోరు బావుల నుంచి తీసుకువచ్చిన నీటిని కొత్త బుట్టలో నాటిన గోధుమలకు యువతులు అందిస్తారు.

ఎనిమిదవ రోజు రాత్రి "గానుగోతు" తీజ్ నిర్వహిస్తారు. గౌరీ, గౌర విగ్రహాలను మట్టితో ప్రతిష్ఠించి భోగ్ బండారు వేస్తూ గిరిజనులంతా కలిసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. నాటిన గోధుమలు పచ్చగా ఎంత ఏపుగా పెరిగితే అంత శుభమని నమ్ముతారు. తొమ్మిదవ రోజు ఉదయం గొర్ల, మేకలతో యాటలను కోసి వంటలు చేస్తారు. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత పెంచిన గోధుమ బుట్టలతో (బతుకమ్మ)ను గిరిజన వేషాధారణ, సాంప్రదాయాలతో డప్పు వాయిద్యాలతో, డీజే సప్పుల్లా మధ్య తలపై ఎత్తుకొని గిరిజన నృత్యాలతో, ఆటపాటల మధ్య సాయంత్రం స్థానిక చెరువులో నిమజ్జనం చేస్తారు. పిల్లపాపలతో ఆయురారోగ్యాలతో, సకల సంపదలతో, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, యువతులు మంచి సంబంధాలు కుదరాలని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. రాత్రి బంధుమిత్రులతో కుటుంబ సమేతంగా మాంసాహారంతో సహపంక్తి భోజనాలు చేస్తారు. అక్కడితో తీజ్ మహోత్సవం బంజారాలు ఆ సంవత్సరం స్వస్తి పలుకుతారు.



కార్మికుల సమస్యలపై నిరంతరం కృషి

- **అమ్మఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు కిరణ్మయి**



నవతెలంగాణ-బోధన్

కార్మికుల సమస్యలపై నిరంతరం వార్తలు రాస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నది నవతెలంగాణ దినపత్రిక. ముఖ్యంగా పాఠశాలలో నెలకొన్న విద్యార్థుల సమస్యలపై, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వారికి అండగా నిలిచింది నవతెలంగాణ. పోటీ ప్రపంచంలో ఇతర పత్రికలకు ధీటుగా వార్తలు రాయడంలో నవతెలంగాణ బాగుంది. ఈ పత్రిక 9వ వార్షికోత్సవం సందర్భంగా పత్రిక విలేకరులకు, కార్యాలయ సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు.

నవతెలంగాణలో మంచి వార్తలు

- **బోధన్ తహసీల్దార్ విఠల్**



నవతెలంగాణ-బోధన్

ప్రజా సమస్యలపై నవతెలంగాణ దినపత్రికలో వార్తలు చాలా బాగా రాస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువకావడంలో పత్రికలు ప్రధాన కారణం. అలాగే సమాజంలోని ప్రజా సమస్యలపై నవతెలంగాణ దృష్టి సారిస్తూ వార్తలు ప్రచురిస్తూ సామాన్య ప్రజలకు అండగా నిలిచింది నవతెలంగాణ పత్రిక. నవతెలంగాణ 9వ వార్షికోత్సవ సందర్భంగా పత్రిక విలేకరులకు, కార్యాలయాల సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు.

బడుగు, బలహీన వర్గాలకు అండగా పత్రిక

- **మాజీ ఎంపీపీ సంగం శ్రీనివాస్**



నవతెలంగాణ-నవీపేట్

బడుగు, బలహీనవర్గాలకు నిత్యం అండగా ఉండే పత్రిక నవ తెలంగాణ. ప్రజల పక్షాన ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి వారధిగా నిలుస్తుంది. అవినీతి, అక్రమాలు మరియు అరాచకాలపై నిర్భయంగా వార్తలు ప్రచురిస్తూ ప్రజాస్వామ్య రక్షణకు నాలుగో స్తంభంగా నిలుస్తుంది.

ప్రజాపత్రిక నవతెలంగాణ

- **మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్**



నవతెలంగాణ-గాంధారి

నవతెలంగాణ పత్రికకు తొమ్మిదవ వార్షికోత్సవ శుభాకాంక్షలు. ఈ పత్రిక అనునిత్యం ప్రజల పక్షాన నిలబడుతోంది. ప్రజల సమస్యలపై పోరాడుతోంది. ఈ సందర్భంగా ఇందులో పనిచేసే సిబ్బందికి, విలేకరులకు.. అలాగే ఈ పత్రిక చదివే నవతెలంగాణ పాఠకులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

ప్రజల కోసం పరితపించే పత్రిక

- **ఎస్పై ఆంజనేయులు**



నవతెలంగాణ-గాంధారి

నవతెలంగాణ పత్రిక తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, పత్రిక సిబ్బందికి, విలేకరులకు శుభాకాంక్షలు. నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజా సమస్యలు వెలుగు తీయడంలో నవ తెలంగాణ పత్రిక ముందు వరుసలో ఉంటుంది. నిత్యం ప్రజల కోసం తపించే పత్రిక నవతెలంగాణ.

అణగారిన వర్గాల కోసం..

- **కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తూర్పు రాజులు**



నవతెలంగాణ-గాంధారి

నవతెలంగాణ పత్రిక అణగారిన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుంది. అలాగే బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేస్తుంది. నవతెలంగాణ పత్రిక తొమ్మిదవ వార్షికోత్సవం జరుపుకుంటున్న నేపథ్యంలో నవతెలంగాణ పాఠకులకు, సిబ్బందికి, యాజమాన్యానికి, విలేకరులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

అరాచకాలు, అసమానతలను వెలికి తీయడంలో ముందున్న పత్రిక

- **మగ్గరి హన్మండ్లు, పిఎసిఎస్ చైర్మన్ బినోల**



నవతెలంగాణ-నవీపేట్

సమాజంలో జరిగే అరాచకాలు, అసమానతలను నిర్భయంగా వెలికి తీసి ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించేందుకు నవ తెలంగాణ పత్రిక అనునిత్యం కృషి చేస్తుంది. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలను వెలికితీసి పరిష్కారం అయ్యేంతవరకు దృష్టి సారిస్తుంది. సామాన్యులకు సైతం భరోసా కల్పించే పత్రిక నవతెలంగాణ.


నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిజాయితీగా ప్రజల పక్షాన వార్తలు రాస్తూ,
9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా
నవతెలంగాణ పాఠకులకు, ప్రకటనకర్తలకు,
సిబ్బందికి, 9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు..
అభయహస్తం
మండల పరిషత్ కార్యాలయం మరియు సిబ్బంది.
మం॥ బోధన్, జిల్లా॥ నిజామాబాద్.


నవతెలంగాణ
మీ శ్రేయోభిలాషి..
గ్రామం॥ మం॥
సదాశివనగర్,
జిల్లా॥ కామారెడ్డి


గ్రామం॥ జంగంపల్లి, మం॥ భిక్కనూర్, జిల్లా॥ కామారెడ్డి


నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
పి. శివలింగం
రైతువేదిక అధ్యక్షులు,
వి.డి.సి అధ్యక్షులు - జంగంపల్లి
గ్రామం॥ జంగంపల్లి, మం॥ భిక్కనూర్, జిల్లా॥ కామారెడ్డి


Anniversary Celebrations
నవతెలంగాణ 9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు..
మీ శ్రేయోభిలాషి..
మం॥ భీంగల్, జిల్లా॥ నిజామాబాద్.


లింగంపేట్ మండల పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
సిబ్బందికి
నవతెలంగాణ 9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
NAVATELANGANA
9TH
ANNIVERSARY
నవతెలంగాణ
మాసుల. శ్రీనివాస్
భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు
గ్రామం॥ మోతే, మం॥ లింగంపేట్, జిల్లా॥ కామారెడ్డి


నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
హెల్మెట్ ధరించకుండా వాహనం నడపరాదు
మద్యం సేవించి వాహనం నడపరాదు
మైనర్‌లకు వాహనాలు ఇవ్వరాదు
సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు
రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయకండి
ఆర్‌టిఏ అధికారులు పేర్కొన్న విధంగా వాహనం
ముందు వెనుక భాగం నెంబర్ ప్లేట్ తప్పనిసరి
వాహన దారులు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు అన్ని పత్రాలు కలిగి ఉండవలెను
అతివేగంగా వాహనం నడుపుట ప్రమాదకరం.
నవతెలంగాణ
మీ శ్రేయోభిలాషి.. డిచ్‌పల్లి


నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
NAVATELANGANA
నవతెలంగాణ పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
సిబ్బందికి, 9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు..
బుడ్డ సంజీవరెడ్డి
కాంగ్రెస్ పార్టీ నాయకులు
మం॥ నవీపేట్, జిల్లా॥ నిజామాబాద్


భిక్కనూర్ మండల ప్రజలందరికీ
నవతెలంగాణ 9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
NAVATELANGANA
9th
YEARS ANNIVERSARY CELEBRATION
నవతెలంగాణ
ఎ. శ్రీనివాస్
బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి
గ్రామం॥ జంగంపల్లి, మం॥ భిక్కనూర్, జిల్లా॥ కామారెడ్డి


ధార. రాజశేఖర్
కాటిక. అరుణ్
గ్రామం॥ జంగంపల్లి, మం॥ భిక్కనూర్, జిల్లా॥ కామారెడ్డి


"నవతెలంగాణ
9వ పుట్టిన రోజు"
NAVATELANGANA
9th
YEARS
సాయికుమార్ గౌడ్
BRS పార్టీ మండల యూత్ అధ్యక్షులు
మం॥ నవీపేట్, జిల్లా॥ నిజామాబాద్


నవతెలంగాణ
Anniversary Celebrations
నవతెలంగాణ
9వ
వార్షికోత్సవ
శుభాకాంక్షలు...
నిత్యం ప్రజల పక్షాన
నిలబడుతూ ప్రజా
సమస్యలపై
గళం విప్పుతున్న
'నవతెలంగాణ'
దినపత్రిక 9వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభసందర్భంగా
మా హృదయపూర్వక
శుభాకాంక్షలు...
మీ శ్రేయోభిలాషి..
మం॥ బోధన్, జిల్లా॥ నిజామాబాద్


నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిజాయితీగా ప్రజల పక్షాన వార్తలు రాస్తూ
9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా
నవతెలంగాణ పాఠకులకు, ప్రకటనకర్తలకు,
సిబ్బందికి, 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
మగ్గరి హన్మండ్లు
పిఏసీఎస్ ఛైర్మన్ బినోల
గ్రామం॥ నాళేశ్వర్, మం॥ నవీపేట్, జిల్లా॥ నిజామాబాద్


నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
NAVATELANGANA
9th
YEARS ANNIVERSARY
గోండ్లె. సిద్ధరాములు
పిఏసీఎస్ ఛైర్మన్ - జంగంపల్లి
గ్రామం॥ జంగంపల్లి, మం॥ భిక్కనూర్, జిల్లా॥ కామారెడ్డి


నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
నవతెలంగాణ పాఠకులకు, ప్రకటనకర్తలకు,
సిబ్బందికి, 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
అలుక కిషన్
TNGO జిల్లా అధ్యక్షులు
టి. భూలక్ష్మి
పోచంపాడ్
జి. మంజుల
కోడిచర్ల
పి. సునిత
కోడిచర్ల
టి. విజయలక్ష్మి
సావెల్
జి. సత్తెవ్వ
సావెల్
సుష్మ
మెండోర
ఎ. జ్యోతి
మెండోర
బి. సుజాత
మెండోర
మంజుల
మెండోర
సి.హెచ్. వజ్రలత
బుస్సాపూర్
సి.హెచ్. అపర్ణ
బుస్సాపూర్
ఎస్. లావణ్య (స్వరూప)
బుస్సాపూర్
TNGO అంగన్వాడి టీచర్స్ యూనియన్
మం॥ మెండోర, జిల్లా॥ నిజామాబాద్

డెంగ్యూ కేసు నమోదు

- పాల్దా గ్రామంలో శానిటేషన్ పనులు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

రూరల్ మండలంలోని పాల్దా గ్రామానికి చెందిన విద్యార్థికి డెంగ్యూ సోకడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. ఎంపీపీ ఇక్బాల్ ఆధ్వర్యంలో గ్రామంలో బుధవారం శానిటేషన్ పనులు చేపట్టారు. నిజామాబాద్ పాలిటెక్నిక్‌లో చదువుతున్న విద్యార్థికి డెంగ్యూ పాజిటివ్ గా నమోదు కావడంతో అప్రమత్తమై ఆ విద్యార్థికి చికిత్స విధానం అందించి ఆ విద్యార్థి ఇంటి దగ్గర దిగబెట్టి పరిసరాల్లో పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. పిచ్చి మొక్కలు తొలగించి రోడ్లను, డ్రయినేజీని శుభ్రం చేశారు. అలాగే గ్రామ ప్రజలకు అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



శానిటేషన్ పనులు పరిశీలిస్తున్న ఎంపీవో

నగరంలో ఛతీస్‌ఘడ్ పోలీసుల సోదాలు

- వారి అదుపులో సెల్‌ఫోన్ షాప్ యజమాని

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఛతీస్‌ఘడ్ పోలీసులు సోదాలు జరపడంతో మంగళవారం రాత్రి నగరంలో కలకలం రేపింది. ఓ మొబైల్ షాప్ ఓనర్ ను అదుపులోకి తీసుకోని విచారిస్తున్నారు. ఛత్తీస్ గఢ్ లో జరిగిన సైబర్ క్రైం కేసు విచారణలో భాగంగా నగరంలో ఓ మొబైల్ షాప్ నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. అతని అకౌంట్‌లో వచ్చిన నగదు ఎలా వచ్చింది అని విచారణ చేపడుతున్నారు.



బాలుడిని బలిగొన్న కుక్కలు

- బోధన్‌లో కుక్కల భయం
- ప్రాణాలకు రక్షణ కరువు
- వాటి నియంత్రణకు చర్యలు శూన్యం

నవతెలంగాణ-బోధన్



బోధన్ పట్టణంలో కక్షలు, హత్యలు అసలే లేవు. కాని పట్టణ వాసులు మాత్రం బయటికి రావడానికి జంకుతారు. ఇంటికి చేరే వరకు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పోవాల్సిందే. వీటన్నింటికి ప్రధాన కారణం వీధి కుక్కలు. ఒక్కసారి జనాలపై కుక్కలు దాడులుచేస్తే పిక్క నోటికి రావాల్సిందే. అలా ప్రతి కాలనీలో కుక్కలు స్వైరవిహారం చేస్తూ ప్రజలకు భయాందోళనలకు గురి చేస్తున్నాయి. గడిచిన నెల రోజుల క్రితం హాస్పిటల్ సమీపంలోని కాలనీలో కుక్కలు దారివెంట వెళ్తున్న కొంతమందిపై దాడులు చేశాయి. అలాగే ఓ చిన్నారిని నోట కరుచుకుని వెళ్లడంతో స్థానికులు దాన్ని తరమడంతో ప్రాణాపాయం తప్పింది. హాస్పిటల్‌కు వెళ్తున్న గర్భిణికి సైతం కుక్క దాడిచేయడంతో ఆమే గాయాలపాలయింది. అంతేకాకుండా ఇంటి ముందు కూర్చున్న ఓ మహిళలపై సైతం కుక్క దాడి చేయడంతో ఆమే ఆసుపత్రి పాలయింది. గత సంవత్సరం రాకాసిపేట్ లో కుక్కలు ఓ వృద్ధుడిపై దాడిచేసి గాయపరిచాయి. దాంతో అతను కొన్ని రోజులు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చివరికి మృతి చెందాడు. నిరుపేద కుటుంబం అయిన అతని పిల్లలు తండ్రిని కోల్పోయి అనాథగా మిగిలారు.

కుక్కల నియంత్రణలో చర్యలు శూన్యం

బోధన్ పట్టణంలో గత సంవత్సర కాలం నుంచి కుక్కలు స్వైరవిహారం చేస్తూ కనపడిన వారిపై దాడులు చేస్తుండడంతో ఎందరో గాయాలపాలయి ఆసుపత్రిలో చికిత్స పొందారు. కుక్కలను నియంత్రించాలని పట్టణ వాసులు మున్సిపల్ కార్యాలయ చుట్టు తిరిగి అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కుక్కల నియంత్రణ లేకపోవడంతో రోజు రోజుకు కుక్కల సంఖ్య పెరుగుతూనే ఉంది. దాని ఫలితంగా పట్టణంలో ఎక్కడో చోట కుక్క కాటు సంఘటనలు జరుగుతున్నాయి.

తాజాగా బాలుడిని బలిగొన్న కుక్కలు

తాజాగా బోధన్ పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద కుక్కల దాడిలో చనిపోయిన బాలుడి సంఘటన హృదయవిదారకంగా మారింది. బస్టాండ్ వద్ద యాచిస్తూ ఉంటున్న ఓ మహిళ తన కుమారుడిని పోషించుకుంటు కాలం గడుపుతుంది. ఎవరైనా దాతలు ఏదైనా ఇస్తే తినడం ,దొరికిన దాంట్లో తన బాబుకు పెట్టడం చేస్తూ పొట్టపోసుకునేది. ఎప్పటిలాగే ఆమె రాత్రి సమయంలో తన కుమారుడిని బస్టాండ్ ప్రాంతంలో పడుకోబెట్టు బహిర్భూమికి వెళ్లింది. ఆ సమయంలో ఎక్కడి నుంచి వచ్చాయెూ ఆ మాయదారి రాక్షస కుక్కలు బాలుడిపై దాడిచేసి శరీరాన్ని ఛిద్రం చేశాయి. కొడుకుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లి ఆశలు ఈ ఘటనతో ఆడియాసలయ్యాయి. ఈ ఘటనతో బోధన్ పట్టణంలో విషాదం నింపింది. ప్రస్తుతం కుక్కల దాడి ఘటనలతో పెద్దలు, పిల్లలు బయట తిరగడానికి జంకుతున్నారు.

కుక్కల నియంత్రణకు చర్యలు చేపడుతున్నాం
మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ



బోధన్ పట్టణంలో కుక్కల నియంత్రణకు చర్యలు చేపడుతున్నాం. నిజామాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ అధికారుల ద్వారా బోధన్ లో కుక్కలను పట్టుకుని కుటుంబ నియంత్రన ఆపరేషన్‌లు చేపడతాం. అంత వరకు జనం అప్రమత్తంగా ఉండాలి. చిన్న పిల్లలను ఒంటరిగా బయటకు పంపరాదు. అంత వరకు బోధన్‌లో వెటర్నరీ డాక్టర్లను ఏర్పాటుచేసి కు.ని ఆపరేషన్, రేబీస్ టీకాలు వేరడానికి ప్రయత్నాలు చేస్తున్నాం.



వర్షంతో నష్టపోయిన పంటను తీసుకొచ్చి రాస్తారోకో చేపట్టిన రైతులు

నష్టపరిహారం చెల్లించండి

- రాస్తారోకో చేపట్టిన రైతులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

ఇటీవల కురిసిన వర్షానికి పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని, అదే విధంగా పంట బీమా అమలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా పెద్దకొడప్‌గల్ మండలంలోని రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతుల మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద ధర్నాకు దిగారు. ఇటీవల కురిసిన వర్షానికి పత్తి,సొయా పంటలు మునిగి పోయేసరికి పంటలు తీవ్ర నష్టం వాటిల్లినట్టు వాపోయారు. చేతికి వస్తాయనే తరుణంలో పంటలు పూర్తిగా నీట మునిగి దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కాటే పల్లి తండాకు చెందిన రైతు మెగరాజ్ మాట్లాడుతూ కౌలు తీసుకొని అప్పు చేసి పంటలు సాగు చేసుకుంటే అకాల వర్షం కురిసి రైతుల పాలిట శాపంగా మారిందని చేసుకున్న అప్పులు ఎలా తీర్చలో అని కన్నీటి పర్యం అయ్యాడు. రైతులు వెంటనే స్పందించి నష్టపోయిన పంటలను గుర్తించి రైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు. ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం అందించాలని లేకుంటే ఆత్మహత్యలే శరణ్యం అని అన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి అధికారులకు రైతులు వినతిపత్రాన్ని అందజేశారు. వీరి ఆందోళనలకు మాజీ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి సంఘీభావం తెలిపి రోడ్డుపై బైటాయించారు. పంటనష్టం సర్వే చేపట్టి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

దాల్మల్‌కుంటను పునరుద్ధరిస్తాం

- ఇరిగేషన్ ఎస్ఈ ఇంజనీర్ వాసంతి
- నవతెలంగాణ కథనం ఎఫెక్ట్.. చెరువు పరిశీలన



దాల్మల్‌కుంట చెరువును పరిశీలిస్తున్న అధికారులు



నవతెలంగాణ-నసురుల్లాబాద్

దాల్మల్ కుంట చెరువును పునరుద్ధరిస్తామని బాన్సువాడ డివిజన్ ఇరిగేషన్ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ (ఎస్ఈ) వాసంతి తెలిపారు. బుధవారం నవతెలంగాణ పత్రికలో నీళ్ల, నిధులు వృథా అనే శీర్షికతో ప్రచురితమైన కథనంతో ఎస్ఈ స్పందించారు. నసురుల్లాబాద్ మండలం బొమ్మన్ దేవ్ పల్లి గ్రామంలో ఉన్న దాల్మాల్ కుట్ట చెరువును బుధవారం సందర్శించారు. చెరుకు పడిన బుంగలను చెరువు కట్ట మధ్యలో పడిన పెద్ద గుంతను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాల్మల్ కుంట చెరువు అప్పట్లో మిషన్ భగీరథ పథకంలో పనులు చేపట్టినట్టు గుర్తు చేశారు. చెరువును ఉపయోగంలోకి తీసుకువచ్చి రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో చెరువును పునరుద్ధరణ చేస్తామన్నారు. చెరువు పునర్ధరణ కోసం ప్రతిపాదనలు పంపమన్నారు. వీరి వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజ శేఖర్, డిప్యూటీ ఇంజనీర్ జగదీశ్వర్ అసిస్టెంట్ ఇంజనీర్ అజమ్ తదితరులు పాల్గొన్నారు.

ఒక వైపు పందులు మరో వైపు కోతులు

- మొక్కజొన్న రైతుల పరేషాన్
- పంటలపై దాడి చేస్తుండటంతో తల పట్టుకుంటున్న రైతులు

నవతెలంగాణ-గాంధారి

మండలంలో మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులు పంటను కాపాడుకోవడం తలకు మించిన భారంగా తయారైంది. అన్ని కష్టాలకు ఓర్చుకుని దుక్కు దున్ని విత్తనాలు వేసిన మొదలుకొని మందులు వేయడం పురుగు మందులు పిచికారి చేయడం ఒక ఎత్తు అయితే పంట చేతికొచ్చే సమయంలో మొక్కజొన్న పంట లో మొక్క కంకులు పాలు తాగే దశలో ఉండగా అసలే అధిక వర్షాలతో పంట నష్టం జరుగుతుండడంతో ఆందోళన ఉన్న రైతుకు మూలుగుతున్న నక్కపై తాటికాయ పడ్డట్టు మొక్కజొన్న పంటలపై ఓవైపు అడవి పందులు మరోవైపు కోతులు దాడి చేస్తూ పంటలను నాశనం చేస్తున్నాయి. చేతికి వచ్చిన పంటలను కాపాడుకోవడం కోసం రైతులు నానా అవస్థలు పడుతున్నారు. రాత్రనక పగలనక మొక్కజొన్న పొలాల వద్ద కావలి కాస్తున్నారు. పందులను కోతులను నివారించడం కోసం పంటలను కాపాడుకోవడం కోసం రైతులు నానా అవస్థలు పడుతున్నారు. అటవీ అధికారులు స్పందించి అడవిపందులు కోతుల దాడిలో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.



కోతుల దాడిలో ధ్వంసమైన మొక్కజొన్న పంటను చూపుతున్న రైతు



మాట్లాడుతున్న పాలడుగు భాస్కర్

నయా ఉదారవాద విధానాల్ని తిప్పికొట్టాలి

- కార్మికుల పట్ల కేంద్రం తీరుపై పోరాటాలకు సిద్ధం కావాలి
- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపు

నవతెలంగాణ-కంఠేశ్వర్

కార్మికుల పట్ల నయా ఉదారవాద విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని, నయా ఉదార వాద విధానాల్ని తిప్పికొట్టాలని కార్మికులకు సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి పాలడుగు భాస్కర్ హాజరై మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నయా ఉదారవాద విధానాల్ని అమలు చేస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు. 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచి కార్మికులను ఒత్తిడికి గురి చేసే విధానాలని ప్రభుత్వం పునరాలోచించాలని డిమాండ్ చేశారు.

వివరాలు మెయిన్‌లో..

సమస్యలకు సత్వర పరిష్కారం

- కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్‌ను ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీఆర్ఆర్ వరప్రసాద్



మీడియేషన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కామారెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్‌ను బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కామారెడ్డి జిల్లా చైర్మన్ డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ కామారెడ్డి డాక్టర్ వి.ఆర్.ఆర్.వరప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి వరప్రసాద్ మాట్లాడుతూ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా అది ఫ్యామిలీ సమస్య కావచ్చు, అది సివిల్ సమస్య కావచ్చు ఆ సమస్యను పరిష్కరించేందుకు కమ్యూనిటీ సెంటర్ ను ఉపయోగించుకోవాలని సూచించారు. కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్స్ అలీమోద్దిన్, ఖలీల్ హుల్ల, షేక్ లతీఫ్‌ను అభినందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి, కామారెడ్డి జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కామారెడ్డి సూపరింటెం డెంట్ ఇంద్రసేనారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సమీఉల్లా ఖాన్, కమ్యూనిటీ మెంబర్స్ మహమ్మద్ ఖలీల్ హుల్ల, షేక్ అలీమోద్దీన్, షేక్ అబ్దుల్ లతీఫ్, విజయ్ కుమార్, నిర్మల, స్వప్న, కమ్యూనిటీ మెడిటేషన్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సిపిజెట్ విద్యార్థులకు హెల్ప్ డెస్క్



విద్యార్థుల సౌకర్యార్థం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ) తెలంగాణ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ లోని ఆర్ట్స్ కళాశాలలో తెలంగాణ యూనివర్సిటీ కి నూతనంగా వస్తున్న విద్యార్థులకు స్వాగతం పలుకుతూ హెల్ప్ డెస్క్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ విద్యార్థులకు వచ్చిన సమస్యలను నివృత్తి చేయడంతో పాటుగా అడ్మిషన్ ఫామ్స్‌ను ఫిల్అప్ చేసినట్టు తెలిపారు. ఈనెల 13 తేదీ వరకు సిపిజెట్ మొదటి పేజ్ జరుగుతుందని విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో పాటుగా రెండు సెట్స్ జిరాక్స్ కాపీలను తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా పాలన యంత్రాంగం నూతనంగా వచ్చే విద్యార్థులకు మెయిన్ గేట్ నుండి ఆర్ట్స్ కళాశాల వరకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తే నూతనంగా వచ్చే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. వెంటనే నూతనంగా వచ్చే విద్యార్థులకు మౌలిక సదుపాయాలను కల్పించాలని పాలన యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ అధ్యక్షులు శివ, జిల్లా కమిటీ సభ్యులు దినేష్, రాజ్ కుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఈనెల 30వ తేదీలోగా బియ్యం సరఫరా చేయాలి

- రైస్‌మిల్లులకు కలెక్టర్ ఆదేశం

నవతెలంగాణ-కామారెడ్డి



రైస్‌మిల్లర్స్‌తో మాట్లాడుతున్న కలెక్టర్

జిల్లాలోని రైస్ మిల్లుల యజమానులు నిర్ణీత గడువు సెప్టెంబర్ 30లోగా బియ్యం సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. బుధవారం తన ఛాంబర్‌లో పౌరసర ఫరాల అధికారులతో బియ్యం సరఫరా ఖరీఫ్ 2023 - 2024 సంబంధించి రైస్ మిల్లు యజమానులు పెట్టవలసిన దాన్యం సరఫరా వేగవంతం పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తమ పరిధిలోని రైస్ మిల్లులు తనిఖీ చేసి బియ్యం ఎఫ్‌సిఐ పౌరసరఫరాల శాఖ కు సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల సహాయ అధికారి కేవైఎల్ నరసింహారావు, టాస్క్ ఫోర్స్ ఉప తహసీల్దార్‌లు, అధికారులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితా పక్కాగా రూపొందించాలి

ఓటర్ జాబితా పక్కాగా రూపొందించేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వేకు తోడ్పాటును అందించాలన్నారు.

రుణమాఫీ కాని రైతుల దరఖాస్తులు స్వీకరించాలి



రైతుల దరఖాస్తులు పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

నవతెలంగాణ-మద్నూర్

మండలం మొగ గ్రామంలో యాసంగిలో సాగు చేస్తున్న సోయాబీన్, పత్తి పెసర, మినుము, కంది పంటలను జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ బుధవారం పరిలించారు. మద్నూర్ రైతు వేదిక యందు రుణమాఫీలో భాగంగా రేషన్ కార్డు లేని వారికి కుటుంబ సభ్యుల నిర్ధారణ చేస్తున్న ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. త్వరగా ఫ్యామిలీ మ్యాపింగ్ చేయాలని, అర్హులు ఉండి రుణమాఫీ కానీ రైతులు ఉంటే దరఖాస్తు తీసుకొని పోర్టల్‌లో నమోదు చేయాలని మండల వ్యవసాయ అధికారి రాజును ఆదేశించారు. స్టేట్ బ్యాంక్ యందు రుణమాఫీ జరుగుతున్న ప్రక్రియను మేనేజర్ అడిగి తెలుసుకున్నారు. రైతులకు రెన్యువల్, కొత్త లోన్స్ పెండింగ్ పెట్టకుండా సకాలంలో రైతులకు ఇవ్వాలని బ్యాంక్ మేనేజర్ సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు, మొగ ఏఈఓ విశాల్, రైతులు, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని తొర్లికొండ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రత్నగారి శేఖర్‌గౌడ్, జీవన్ గౌడ్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో బుధవారం చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఉత్కం శ్రీనివాస్ గౌడ్, బ్రాహ్మణపల్లి సొసైటీ చైర్మన్ కాటిపల్లి నర్సారెడ్డి, మండల సీనియర్ నాయకుడు గంగారెడ్డి (తెల్లన్న), మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు కనక రవి, తొర్లికొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, సీనియర్ జనరల్ సెక్రెటరీ కూడల వినోద్, నాయకులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

అధికారులతో సమావేశం

నవతెలంగాణ-కంఠేశ్వర్

మున్సిపల్ కమిషనర్ మకరంద్ నిజామాబాద్ నగరంలోని ట్రాఫిక్ సిగ్నల్స్, అక్రమ కట్టడాల నియంత్రణ, చెరువుల సంరక్షణ మొదలైన అంశాలపైన మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం బుధవారం నిర్వహించారు. ఆయా అంశాలపైన సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సమావేశంలో ట్రాఫిక్ ఏసిపి నారాయణ, నార్త్, సౌత్ తహసీల్దార్లు నాగార్జున, బాలరాజు, సిబ్బంది, టౌన్ ప్లానింగ్ అధికారులు సత్యనారాయణ, అనూప, రాజేంద్ర ప్రసాద్, రాజేష్, ఇంజనీర్లు మురళి, మోహన్ రెడ్డి, సాగర్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

పాముకాటుకు బాలుడు మృతి

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని అమ్రాబాద్ గ్రామపంచాయతీ పరిధిలో గల గుండ్యా నాయక్ తండాలో పాము కాటుతో బాలుడు నేనావత్ వరుణ్ (14) బుధవారం ఉదయం మరణించాడు. ఇంటి పరిసర ప్రాంతంలో రాత్రి సమయంలో పాము కాటువేసినట్టు స్థానికులు వివరించారు. వరుణ్‌కు ఇద్దరు చెల్లెల్లు ఉన్నారు. వరుణ్ బోర్గాం(పి)లోగల సక్రెట్ హాట్ అకాడమీ హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడు. వరుణ్ తండ్రి స్థానిక బిఆర్ఎస్ నాయకుడు, వరుణ్ మరణంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.


నేనావత్ వరుణ్

రాష్ట్ర బేస్‌బాల్ పోటీలకు ఉన్నత పాఠశాల విద్యార్థులు


విద్యార్థులకు అభినందిస్తున్న పలువురు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

రాష్ట్ర బేస్‌బాల్ పోటీలకు మండలంలోని కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని ఫిజికల్ డైరెక్టర్ మర్యంటి గంగా మోహన్ బుధవారం తెలిపారు. ఈనెల 8న సుద్దపల్లిలో జరిగిన బాలికల, 9న ఆర్మూర్‌లో జరిగిన బాలుర జిల్లా జూనియర్ బేస్‌బాల్ జట్ల ఎంపికలో పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచారని అన్నారు. ఈనెల 13 నుంచి 15 వరకు ఎన్టీఆర్ స్టేడియం నిర్మల్‌లో జరగనున్న రాష్ట్ర జూనియర్ బేస్‌బాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, బాలికల విభాగంలో బురుగు మైత్రి, గడ్డం సంధ్య, బాలుర విభాగంలో జక్కం పవన్, మురుగమ్ శివ, సృజన్‌లు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్ర బేస్‌బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్ అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కొండ్లెపు సాయిలు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మట్టి గణపతిని దర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా కేంద్రంలోని పోచమ్మగల్లి రవితేజ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్న తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద 63 అడుగుల మట్టి గణపతి మండపాన్ని నిజామాబాద్ అర్బన్ మాజీ శాసన సభ్యులు గణేష్ బిగాల సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజామాబాద్ అర్బన్‌లో కొలువుదీరిన గణనాథుల ఆశీర్వాదం ప్రజలకు ఉండాలని కోరారు. ప్రజలంతా సుఖశాం తులతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండి రైతన్నలు ఆనందం తో గడపాలని గణపతిని ప్రార్థించారు. కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షులు సిర్ప రాజు, సుదాం రవిచందర్ సత్యప్రకాశ్, దండు శేఖర్, కార్పొరేటర్ ధర్మపురి, విక్రమ్‌గౌడ్, తడ్కల్ శ్రీను, గాండ్ల లింగం రవితేజ, గణపతి యూత్ సభ్యులు నీలగిరి రాజు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


మాజీ ఎమ్మెల్యేను సన్మానించిన కమిటీ సభ్యులు

ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయండి

- ఐఎఫ్‌టీయూ



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, మోడీ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. దాసు మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ఎనిమిది గంటల పని విధానం కొనసాగించాలని తెలిపారు. 13న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోచమ్మగల్లిలోని ముదిరాజ్ సంఘం కళ్యాణ మండపంలో జరిగే ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలని పంచాయతీ కార్మికులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతుందని, ఇప్పటికైనా గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో యూనియన్ అధ్యక్షులు సోప్పరి గంగాధర్, నాయకులు రాజన్న, శేఖర్, సాయిలు, రేణుక, రాజగంగు, భూదేవి, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ రూరల్ పరిధిలోగల శతమానం అపార్ట్‌మెంట్‌లో "మహిళా అక్రమ రవాణా"పై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా మూడవ టౌన్ హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీ మాట్లాడుతూ.. మహిళ అక్రమ రవాణా ఎక్కువగా జరుగుతుందని, మహిళలను కిడ్నాప్ చేసి లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. అలాగే వేరే దేశాలకు కూడా అమ్మేస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఎవరైనా అనుమానాస్పదంగా ఉన్నట్లయితే వెంటనే గట్టిగా అరవాలని, పోలీసుల 100కి ఫోన్, బాలికల సంక్షేమ అధికారి 1098కి ఫోన్ చేయాలని, మహిళ సహాయక విభాగానికి 181 కి ఫోన్ చేయాలని అన్నారు. చేయు పట్టుకున్నట్లైతే చేతిని నోటితో గట్టిగా కొరకాలని, కింద ఉన్న మట్టిని తీసి కళ్ళలో వేసి పరిగెత్తాలని తెలిపారు. మహిళ ఒంటరిగా వెళ్లవద్దని ఇద్దరు లేదా ముగ్గురితో కలిసి వెళ్లాలని అప్రమత్తం చేశారు. అపార్ట్‌మెంట్‌లోకి ఎవరైనా కొత్తవారు వచ్చి ఎంక్వయిరీ చేస్తున్నాం.. సబ్సిడీ అది ఇది అంటే మహిళలు కూడా అప్రమత్తంగా ఉండాలని, మీరు ఎవరు? ఎక్కడి నుంచి వచ్చారు. అనేవి తెలుసుకోవాలని తెలిపారు. అనుమానం వస్తే పోలీసులకు 100 ఫోన్ చేయాలని పేర్కొన్నారు. పెద్దవారు కూడా పిల్లలను ఒంటరిగా వదిలేయకుండా జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు.



మాట్లాడుతున్న హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మీ

వేతనాలు వెంటనే విడుదల చేయాలి

- ఐఎఫ్‌టీయూ

నవతెలంగాణ-సిరికొండ

తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో సిరికొండ మండల ఇంచార్జ్ ఎంపిఓ తారాచంద్‌కి వినతిపత్రం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ.. సిరికొండ మండలంలోని గ్రామపంచాయతీలో దాదాపుగా 8 నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని, నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న జీతాలు రాకుంటే ఎలా బతకాలి అని అన్నారు.

కలెక్టర్ స్పెషల్ నిధులు నుంచైనా వెంటనే జీతాలు చెల్లించాలని తెలిపారు. మల్టీపర్పస్ వర్కర్లను వెంటనే పర్మినెంట్ చేయాలని, రెండు నెలల నుంచి 8నెలల వరకు పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ వర్కర్ల వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వాలని, రానున్న వర్షాకాలం సీజన్‌లో గ్రామపంచాయతీ సిబ్బంది మరో మారు ఆందోళన బాట పట్టక తప్పదని హెచ్చరించారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికుల అంటే చిరాకుపడే అధికారులు ఉన్నారంటే సిగ్గుపడాల్సి వస్తుందని, ఇలాంటి తీరు మార్చుకోకపోతే అధికారులకు వ్యతిరేకంగా పోరాటం చేయవలసి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో మాస్ లైన్ డివిజన్ నాయకులు సాయిరెడ్డి, కిషోర్, జిల్లా అధ్యక్షులు అనీష్, మండల్ నాయకులు, లింబాన్న కిషోర్, డివిజన్ ఆశిష్, యూనియన్ ధర్పల్లి మండల అధ్యక్షులు ఆశన్న, కార్మికులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

భీంగల్‌కు హైడ్రాని తీసుకురండి

- తహసీల్దార్‌కు వినతి
- భూ కబ్జాలకు అడ్డాగా కుప్కాల్ గ్రామం ఉన్నట్టు వెల్లడి


వినతి పత్రం అందజేస్తున్న దేవ్‌సింగ్

నవతెలంగాణ-భీంగల్ రూరల్

కుప్కాల్ గ్రామం భూ కబ్జాలకు అడ్డాగా మారిందని, భీంగల్‌కు హైడ్రాని తీసుకురావాలని కుప్కల్ గ్రామానికి చెందిన దేవ్‌సింగ్ భీంగల్ తహసీల్దార్ షబ్బీర్ అలీకి బుధవారం వినతి పత్రం అందజేశారు. మండలంలోని కుప్కాల్ గ్రామంలో కొన్ని సంవత్సరాలుగా ఒకరిని చూసి మరొకరు గ్రామంలో ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, చెక్ డ్యాములు, చెరువులు, కాలువల భూములు కొందరి రాజకీయ నాయకుల అండదండలతో కబ్జా చేసుకుంటున్నారన్నారు. గ్రామంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఫ్లాట్లలో అక్రమాలకు పాల్పడ్డారని, కొందరు నాయకులు లంచాలు తీసుకుని అర్హులైన వారికి కాకుండా అనర్హులకు ఇచ్చారన్నారు. పొలిటికల్ పవర్ ఉంటే చాలు ఏమైనా చెయ్యొచ్చు అనే విధంగా కొంతమంది వ్యక్తులు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు. పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్న గ్రామస్తులు ఏ అధికారి కూడా స్పాట్‌పైకి వచ్చి చర్యలు తీసుకోవడం లేదని ధ్వజమెత్తారు. ఇకనైనా తక్షణమే ప్రభుత్వ అధికారులు చట్టరిత్యా చర్యలు తీసుకొని గ్రామానికి సంబంధించిన ప్రభుత్వ భూములను కబ్జాల నుంచి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యటించి మొబైల్ యాప్ ద్వారా పరిశీలించారు. బుధవారం ఇందల్‌వాయి మండలంలోని గన్నారం గ్రామంలో ఎల్ఆర్ఎస్‌లో వచ్చిన దరఖాస్తులను ఎంపిఓ రాజ్ కాంత్‌రావు, మండల రెవెన్యూ అధికారి మోహన్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు ఇతరులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి, ముందుగా అన్ని దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు ఉండే విధంగా చూడాలని ఎంపిఓ రాజ్ కాంత్‌రావు అన్నారు. ఎల్ఆర్ఎస్‌లో చేసుకున్న దరఖాస్తుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి జియో ట్యాగింగ్ ద్వారా ఎల్ఆర్ఎస్ 2020యాప్‌లో నమోదు చేసినట్లు వారు తెలిపారు. వారి వెంట కారోబార్, దరఖాస్తు దారులు ఉన్నారు.


మాట్లాడుతున్న పలువురు

నేడు పెన్షన్ అదాలత్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఉద్యోగుల పెన్షన్ స్కీం యొక్క పెన్షనర్ల సమస్యలకు సంబంధించిన పెన్షన్ అదాలత్ గురువారం ఉదయం 11 గంటల నుంచి 11.40 వరకు పరిష్కారానికి సంబంధించిన ఫిర్యాదులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు రీజినల్ పిఎఫ్ కమిషనర్-1 గణేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదుదారులు వెబ్ఎక్స్ వెబ్‌సైట్‌లో మీటింగ్ నెంబర్ 2643 034 9582, పాస్వర్డ్ పిడిఎస్ 1234 ఎంటర్ చేసి కాన్ఫరెన్స్‌లో పాల్గొనాలని సూచించారు.

సాహిత్య ప్రశంసాపత్రాలు అందుకున్న ఏర్గట్ల పాఠశాల విద్యార్థులు


ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులు

నవతెలంగాణ-ఏర్గట్ల

పత్తిపాక ఫౌండేషన్, గరిపెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో సాహిత్య కార్యశాలను ఏర్పాటు చేసి, తెలంగాణ రాష్ట్రంలోని 30పాఠశాలలను ఎన్నుకొని విద్యార్థులకు సాహిత్య శిక్షణను ఇచ్చినట్లు ఏర్గట్ల తెలుగు పండితులు ప్రవీణ్ శర్మ, గంగాధర్ తెలిపారు. ఇందులో భాగంగా ఏర్గట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 50 మంది విద్యార్థులు కార్యశాల శిక్షణకు ఎంపికయ్యారని చెప్పారు. విద్యార్థులకు కవితలు, కథలు రాయడం, లేఖ రచన మొదలైన అంశాలపై శిక్షణ ఇచ్చారని, కథలు రాసిన విద్యార్థులకు పత్తిపాక ఫౌండేషన్, గరిపెల్లి ట్రస్ట్ వారు ప్రశంస పత్రాలు అందజేయడంతో బుధవారం వాటిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కష్టాచారి చేతుల మీదుగా విద్యార్థులకు అందించారని తెలిపారు. ఉపాధ్యాయులు మునీరొద్దీన్, రాజశేఖర్, శ్రీనివాస్, రాజ నర్సయ్య, రాజేంధర్, పవన్, విజయ్, ఇందిర పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

- ఫ్రంట్ లైన్ వారియర్ యూత్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రతి ఒక్కరూ తమ వంతుగా ఒక్క మొక్కను నాటి దానిని సంరక్షించే విధంగా చూడాలని ఫ్రంట్ లైన్ వారియర్ యూత్ సభ్యులు అన్నారు.ఇందల్‌వాయి మండలం లోని నల్లవెల్లి గ్రామం లో "మన ఊరు మన ప్రకృతి అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రహదారికి ఇరువైపులా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం అంత పచ్చదనంతో నిండిపోవాలన్నదే మా ప్రధాన లక్ష్యమన్నారు. మొక్కను చెట్టుగా మారే వరకు నీళ్ళు పోసి కాపాడుకోనే అవసరం ఉందన్నారు. కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ మాధురి, పంచాయతీ కార్యదర్శి లావణ్య,గ్రామ కమిటీ అధ్యక్షులు ఒడ్డే వెంకట్, ఉపాధ్యక్షులు తోట సాగర్, క్యాషియర్ శశిధర్ రెడ్డి, ఒడ్డే రాజు, నోముల లక్ష్మారెడ్డి, నీరడి గంగాధర్, మన్నె నర్సయ్య,రవి, ఎడ్ల శ్రీనివాస్, పూదరి మనోహర్, రాం మోహన్ గౌడ్, నీరడీ మనోహర్, రవీందర్, ఫ్రంట్ లైన్ వారియర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులు, సిబ్బందిని పెంచాలి

- డిపోమేనేజర్‌కు వినతి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఆర్టీసీ బస్సుల సర్వీసులను, సిబ్బందిని పెంచాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల మహిళ, విద్యార్థి, యువజన సంఘాల (పిఓడబ్ల్యు, పిడిఎస్యు, పివైఎల్) ఆధ్వర్యంలో నిజామాబాద్ డిపో మేనేజర్‌కి వినతి పత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సంధ్యారాణి మాట్లాడుతూ.. తాడెం, మోపాల్, కులాస్పూర్, కంజర, ముల్లంగి, ఘన్పూర్, డిచ్పల్లి బస్టాండ్ వరకు బస్సుల సౌకర్యం సర్వీస్‌లను పెంచాలని కోరారు. సిర్పూర్, ముదక్‌పల్లి, బాడ్సి సింగంపల్లి గ్రామంలో బస్సు సౌకర్యం పెంచి సర్వీసులను పెంచి విద్యార్థులకు, ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. బస్సులు సరిపోక ప్రయాణికులు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. పల్లె వెలుగు బస్సులు ప్రతి గ్రామానికి సర్వీసులు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్టీసీలో సిబ్బందిని కూడా నియమించాల్సిందిగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గౌర, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, పివైఎల్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా, మహిళా సంఘం నాయకులు లలిత, సువర్ణ, భాగ్య, భూలక్ష్మి, లావణ్య, నాగమణి, భూలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.


డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తున్న పలువురు

క్విజ్ పోటీలో పాల్గొనాలి

- లీడ్ బ్యాంకు మేనేజర్ అశోక్ చౌహాన్


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న లీడ్ బ్యాంక్ మేనేజర్ అశోక్ చౌహాన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా స్థాపించబడి 90 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు ఆన్‌లైన్ క్విజ్ పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందని లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ అశోక్ చౌహాన్ తెలిపారు. బుధవారం క్విస్ పోటీలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల 17వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన సూచించారు. ఇద్దరు విద్యార్థులు ఒక టీంగా ఏర్పడి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. పూర్తి వివరాలు కళాశాలల నిర్వాహకులకు పంపించడం జరిగిందని తెలిపారు. నాలుగు దశలలో ఈ క్విజ్ పోటీలు ఉంటాయని, మొదటి దశలో ఇంటి వద్ద నుండే విద్యార్థులు పాల్గొనవచ్చని సూచించారు. అనంతరం జరిగే రెండు, మూడు, నాలుగు దశల క్విజ్ పోటీలకు మాత్రం వ్యక్తిగతంగా హాజరు కావాల్సి ఉంటుందని సూచించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి భారీగా నగదు బహుమతి, పార్టిసిపేషన్ సర్టిఫికెట్‌ను ఆర్‌బీఐ, హైదరాబాద్ వారితో అందించడం జరుగుతుందని ఎల్‌డీఎం వివరించారు. డిగ్రీ కళాశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన కోరారు.

భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనోత్సవం చేపట్టాలి

- ఆర్మూర్ రూరల్ సీఐ కే.శ్రీధర్‌రెడ్డి


మాట్లాడుతున్న పోలీసులు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని పెద్ద చెరువులో గణేష్ నిమజ్జనోత్సవం ఏర్పాట్లను బుధవారం రూరల్ సీఐ శ్రీధర్, ఎస్ఐ బి.నరేష్, పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి విద్యుత్ అధికారులతో కలిసి పరిశీలించారు. సీఐ కే.శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రోడ్లకు ఇరువైపులా అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను పైకి బిగించాలని సూచించారు. ఎలాంటి అపశ్రుతులు తావులేకుండా ఆనందోత్సాహాల నడుమ భక్తి శ్రద్ధలతో నిమజ్జనోత్సవం జరుపుకోవాలని ప్రజలను కోరారు.

శాంతి కమిటీ సమావేశం..

పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. గణేష్ నిమర్జనం శాంతియుతంగా జరుపుకోవాలని, పోలీసు వారి సహకారం పూర్తి స్థాయిలో ఉంటుందని, నిమర్జనం గురించి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, సీఐ తెలిపారు.

విద్యుత్‌షాక్‌తో యువ రైతు మృతి


మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసు అధికారి

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని గుర్జాల్ గ్రామానికి చెందిన అమర్ల బండ దేవేంద్రరావు అలియాస్ రాజు (35) బుధవారం ఉదయం తన సొంత పొలంలో పత్తి పంటకు పురుగుల మందు పిచికారీ చేసేందుకు వెళ్లాడు. అక్కడ ట్రాన్స్‌ఫార్మర్‌కు వైరు ఊడిపోవడంతో దాన్ని కట్టెతో సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు చేతులకు కరెంట్‌షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య లావణ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతునికి ఇద్దరు కూతుర్లు, కొడుకు ఉన్నారు.

సీపీఐ(ఎం) మోస్రా మండల కార్యదర్శిగా మల్లేష్

నవతెలంగాణ-వర్ని(మోస్రా)



మోస్రా సీపీఐ(ఎం) శాఖ మహాసభ బుధవారం లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించారు. గత మూడేళ్ల కాలంలో పార్టీ చేసిన పోరాటాలను సమీక్షించారు. సీపీఐ(ఎం) ఎదుగుదల కోసం చేయాల్సిన కృషిపై చర్చించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు చేయాలని పలు సమస్యలపై తీర్మానాలు చేశారు. మహాసభలో మేకల మల్లేష్‌ను కార్యదర్శిగా, లక్ష్మణ్ (డివైఎఫ్ఐ), కవిత (ఎన్.పీ.ఆర్.డీ) అల్మాస్ (ఆవాజ్), శంకర్ (జన విజ్ఞాన వేదిక) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు తెలిపారు. మోస్రాలో పార్టీ ఎదుగుదలకు కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ కోరారు.

శోభయాత్రకు ఆటంకం కలగొద్దు

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్
- గణేష్ నిమజ్జన శోభాయాత్రకు వెళ్లే మార్గాలు పరిశీలన


అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి

గణేష్ శోభయాత్రకు ఆటంకం కలగవద్దని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర వెళ్లే మార్గాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ సింధు శర్మ పరిశీలించారు. స్టేషన్ రోడ్డు, గంజి రోడ్, పెద్ద బజార్, నిజాంసాగర్ చౌరస్తా మీదుగా కొత్త బస్టాండ్, ఇందిరాగాంధీ స్టేడియం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న విద్యుత్ తీగలు శోభయాత్రకు ఆటంకం కలగకుండా వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయాలని విద్యుత్, మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అడ్లూరు ఎల్లారెడ్డి పెద్ద చెరువు వరకు శోభయాత్ర మార్గాన్ని పరిశీలించారు. పెద్దచెరువు వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని మున్సిపల్, పోలీసు అధికారులకు సూచించారు. గణేష్ మండపాల వారు జనరేటర్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలన్నారు. చెరువు వద్ద గజ ఈతగాళ్లను ఉంచాలని తెలిపారు. భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ, డీఎస్పీ నాగేశ్వరరావు, పట్టణ సిఐ చంద్రశేఖర్‌రెడ్డి, రూరల్ సీఐ రామన్, దేవునిపల్లి ఎస్సై రాజు, పట్టణ ఎస్సై రాజారాం, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులకు అవసరమైన నిధుల కోసం ప్రతిపాదన సమర్పించాలి..

ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదల వలన దెబ్బతిన్న రోడ్లు, కాల్వలు, భవనాలు, చెరువులు, కుంటలు, తాగునీటి వసతుల తాత్కాలిక మరమ్మతులకు అవసరమైన నిధుల కొరకు ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. జిల్లా కార్యాలయాల భవన సముదాయ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో కురిసిన వర్షాల వలన వివిధ రహదారులు, కాల్వలు, కల్వర్టులు, తరగతి గదులు, తదితర దెబ్బతిన్న రోజువారీ కార్యకలాపాలకు అంతరాయం కలుగుతున్న వాటిని తాత్కాలిక మరమ్మతులకు అవసరమైన నిధుల కొరకు ప్రతిపాదనలు స్టేట్ డిజాస్టర్ రిలీఫ్ ఫండ్‌నకు లోబడి ప్రతిపాదనలు సిద్ధంచేసి వెంటనే సమర్పించాలన్నారు. మున్సిపల్, పంచాయతీ, రోడ్లు భవనాల శాఖలకు చెందిన రోడ్లు, కాల్వలు, కల్వర్టులు దెబ్బతిన్నాయని వాటిని తాత్కాలికంగా మరమ్మతులకు ఎస్టిమేట్స్ సిద్ధం చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు సుజాత, శ్రీహరి, డీఈఓ రాజు, ఆర్అండ్‌బి ఈఈ రవిశంకర్, పంచాయతీరాజ్ ఈఈ బావన్న, నీటి పారుదల శాఖ ఈఈ శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-సదాశివనగర్

అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కొప్పుల సృజన్ కుమార్(39)కు తన పాత ఇల్లును రిపేరు చేయడం వలన 8 లక్షల అప్పు అయ్యింది. అప్పు తీర్చలేక మంగళవారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య నిఖిల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఏఎస్సై నర్సయ్య తెలిపారు. పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడికి కుమారుడు రిత్విన్ ఉన్నాడు.

కేజీబీవీలలో తాత్కాలిక ఉద్యోగులకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలోని సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నడుస్తున్న కేజీబీవీ లలో తాత్కాలిక పద్ధతి పై ప్రత్యేక అధికారులు పీజీ సిఆర్టిసిలు, సి ఆర్ టి సి ల, పీఈటీల ఖాళీ పోస్టుల భర్తీకి సంబంధించిన సర్టిఫికెట్ వెరిఫికేషన్, మెరిట్ కం రోస్టర్ ప్రకారం 1:3 అభ్యర్థులకు గురువారం జిల్లా కార్యాలయం రూమ్ నెంబర్ 223 కలెక్టరేట్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం వచ్చేవారు వాటికి సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్ ఒక కాపీ జిరాక్స్ సెట్ తీసుకురావాలని, వారికి ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం ఇవ్వనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన తదుపరి వివరాలు సూచనలు మార్గదర్శకాలను www.deokamareddy.in వైఫ్ సెట్ యందు పొందుపరచినట్లు తెలిపారు.

సమయపాలన పాటించాలి

- ప్రత్యేక అధికారి చందర్‌నాయక్

నవతెలంగాణ-సదాశివనగర్


వైద్యసిబ్బందికి సూచనలు చేస్తున్న దృశ్యం

వైద్యులు సమయపాలన పాటించాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి, మండల ప్రత్యేక అధికారి చందర్ నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని ఉత్నూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం నర్సరీని సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. అలాగే పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారీలో జాగ్రత్త తీసుకుని నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్ కుమార్, ఎంపీఓ సురేందర్ రెడ్డి, ఏపీవో మధు, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం పెట్టాలి

- సబ్ కలెక్టర్ కిరణ్మయి

నవతెలంగాణ-మద్నూర్

విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెడుతూ.. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. బుధవారం మండలంలోని పెద్దఎక్లార గ్రామ పంచాయతీ పరిధిలోగల బాలికల గురుకుల పాఠశాలను సబ్ కలెక్టర్ కిరణ్మయి సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల మొత్తం తిరిగి పరిసరాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల కోసం వండిన అన్నం తిని వంటకాలరుచి చూశారు. శానిటేషన్ సరిగా లేదని, మరోసారి తనిఖీకి వచ్చినప్పుడు శానిటేషన్ సక్రమంగా చేయించాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం వల్లనే విద్యార్థులు అనారోగ్యం పాలు అవుతున్నందున తగుజాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భోజనం, వసతి సౌకర్యాలు ఎలా ఉన్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. టీచర్ల బోధనపై విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. సబ్ కలెక్టర్ వెంట తహసీల్దార్ ఎండీ ముజీబ్, ఎంపీడీవో రాణి, గిర్దవార్ శంకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.


భోజనాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

బోధన్ నుంచి అరుణాచలానికి బస్సు సౌకర్యం

నవతెలంగాణ-బోధన్

బోధన్ ఆర్టీసీ డిపో నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రమైన అరుణాచలం వరకు బస్సు సౌకర్యం కల్పించినట్లు డిపో మేనేజర్ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే పౌర్ణమి రోజున అరుణాచల గిరి ప్రదక్షిణ కోసం బోధన్ డిపో నుంచి సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరుతుందని తెలిపారు. 16వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు బోధన్ బస్టాండ్ నుంచి బయలుదేరుతుందని పేర్కొన్నారు. బస్సు కాణిపాకం, వెల్లూరు, గోల్డెన్ టెంపుల్ దర్శనం చేసుకొని, అరుణాచల గిరి ప్రదక్షిణకు 17వ తేదీన రోజు చేరుకొని, మరుసటి రోజు తిరిగి జోగులాంబ దర్శనానికి బయలుదేరుతుందని సూచించారు. అనంతరం 19వ తేదీన బోధన్‌కు తిరుగు ప్రయాణం అవుతుందని తెలిపారు. పెద్దలకు రూ.4400, పిల్లలకు రూ.3600 టికెట్ ధర నిర్ణయించినట్లు తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా సర్వీస్ నెం.96660తో రిజర్వేషన్ చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9951196134, 9985602789, 7382840367 సెల్‌ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

గణేష్ మండపాల వద్ద అన్నదానం

నవతెలంగాణ-విలేకరుల బృందం


రెంజల్ మండలంలో..

ఎడపల్లి : మండల కేంద్రంలోని పెద్ద చెరువు కట్ట వద్ద ఉన్న బొర్రా గణేష్ వద్ద అన్నదాన కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. మండలంలోని ఎడపల్లి (మంగళ్‌పహాడ్) గ్రామానికి చెందిన దుద్దెడ కిస్టాగౌడ్ దంపతులు దాతగా ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బాబు కిరణ్, లక్ష్మణ్ గౌడ్, మల్లెపూల నరసింహులు, అనిరుద్ గౌడ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : మండల కేంద్రంలోని శ్రీ కుమార్ గణేష్ మండలి వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతగా సాయి పటేల్ కుటుంబ పరివారం ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో అధ్యక్షులు సంతోష్ పటేల్ గణేష్ మండలి సభ్యులు రఘు, బాలు, ఇతర యువకులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

గాంధారి : మండల కేంద్రంలోని గణేష్ యూత్ రామ్ దాల్ యూత్ దుర్గ యూత్ పద్మశాలి సంఘం, వివిధ గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మండపాల వద్ద నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన గణనాథుని విద్యార్థులు ఊరేగింపు నిర్వహించి పెద్దవాగులో నిమజ్జనం చేశారు. అలాగే దుర్గానగర్‌లోని లంబోదర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడిని నిమజ్జనం చేశారు.

రెంజల్ : మండలంలోని తాడ్‌బిలోలి గ్రామంలో సార్వజనిక్ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రామ పెద్దలు, గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం సార్వజని గణేష్ మండలాల్లో అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. స్థానిక పెద్దలు పెద్దొల్ల సుధాకర్‌రావు, గంగాధర్, అష్టం శ్రీనివాస్, జగన్మోహన్‌రెడ్డి, జి.సాయిరెడ్డి, నరసయ్య చరణ్‌రెడ్డి, లింగాల అబ్బన్న, కిరణ్, సురేష్ పాటిల్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన సాలూరు సాయిలు అనే లబ్ధిదారునికి వైద్య చికిత్స కోసం సీఎం సహాయనిధి నుంచి రూ.58 వేలు అందజేశారని ఓబీసీ మండల అధ్యక్షులు లచ్చేవార్ నితీన్ పేర్కొన్నారు. సాయిలుకు సీఎం సహాయ నిధి చెక్కు అందించడానికి కృషి చేసిన మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కంఠం గంగారాం, డైరెక్టర్ సాయిలు, వడ్ల శంకర్, కోసం కడక్ సాయిలు, ప్రేమ్ కుమార్, గంగాధర్, పిట్ల భూమేష్, జాడి సాయిలు, దండు అనిల్, గోసం గోవింద్, దేవయ్య, దండు సాయిలు, కురుమే రాజు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బాసటగా వివేకానంద ట్రస్ట్


బాధిత కుటుంబానికి నిత్యావసరాలు అందజేత

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రానికి చెందిన తోకల లింగం మృతిచెందగా వారి కుటుంబానికి వివేకానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.3000, 50కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారిని తోటి మానవునిగా, ఆదుకోవడమే మానవత్వమని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కడెం శ్రీకాంత్, భూపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పిఆర్‌టియు నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-పోతంగల్

మండల కేంద్రంలోని పిఆర్‌టియు నూతన కార్యవర్గం అధ్యక్షులుగా శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నాగనాథ్, అసోసియేట్ అధ్యక్షునిగా షేక్ అహ్మద్, కార్యదర్శిగా ప్రభాకర్, మహిళా ఉపాధ్యక్షురాలిగా షారా జాయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని తెలిపారు.

ఎస్సీ రిజర్వేషన్లలో క్రిమిలేయర్ విధానం పాటించాలి

- దళిత వికాస సమితి రాష్ట్ర అధ్యక్షులు కిన్నర సిద్ధార్థ్

నవతెలంగాణ-కామారెడ్డి

ఎస్సీ రిజర్వేషన్లలో క్రీమిలేయర్ తప్పనిసరి ఉండాలంటూ పార్లమెంట్‌లో చట్టం చేయాలని దళిత వికాస సమితి రాష్ట్ర అధ్యక్షుడు కిన్నర సిద్ధార్థ్ అన్నారు. దళిత సమన్వాయం ఆధ్వర్యంలో చేపడుతున్న పాదయాత్ర బుధవారం కామారెడ్డి జిల్లా చిన్నమల్లారెడ్డి గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదిలాబాద్‌లో ప్రారంభమైన ఈ పాదయాత్ర 40 రోజుల పాటు కొనసాగుతూ క్రిమిలేయర్‌పై లాభనష్టాల గురించి వివరిస్తూ యాత్ర కొనసాగుతుందన్నారు. గద్వాల జిల్లా అలంపూర్లో ముగుస్తుందన్నారు. కార్యక్రమంలో దళిత వికాస సమితి ప్రతినిధులు లింగం, బాలరాజు, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల సేవలు మరువలేనివి

- జిల్లా అటవీ శాఖ అధికారి భోగ నికిత

నవతెలంగాణ-కామారెడ్డి

అటవీశాఖ అమరవీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా అటవీశాఖ అధికారి భోగా నికిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో అటవీశాఖ అమరవీరుల జాతీయ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అటవీ శాఖ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కేంద్రంలో అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాకు సంబంధించి అక్బరుద్దీన్, గంగయ్య, ఇటీవల గుత్తి కోయల చేతిలో మృతిచెందిన చెలిమెల శ్రీనివాసరావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమరుల త్యాగాలను వెలకట్టలేమని తెలిపారు. విధి నిర్వహణలో తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోవద్దన్నారు. కార్యక్రమంలో రేంజ్ అధికారులు రమేష్, ఓంకార్, వాసుదేవ్, అటవీ సిబ్బందితోపాటు మెడికల్ సిబ్బంది, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి, ప్రమోద్ కుమార్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.


జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా అటవీ అధికారిణి

కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-భిక్కనూర్

వీడీసీ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన 10 గుంటల భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కబ్జా చేసిన స్థలం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 1995 సంవత్సరంలో అప్పటి సర్పంచ్ రాములు ఆధ్వర్యంలో ప్రతి రేషన్ షాప్ నుండి చక్కర ద్వారా ఒక్క రూపాయి సేకరించి వీడీసీ ద్వారా కొనుగోలు చేసిన భూమిని ఇటీవల కాలంలో కొందరు వ్యక్తులు కబ్జా చేసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, కబ్జా చేసిన వారిపై అధిష్టానానికి వివరాలు తెలియజేసి కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారు అయినా సరే పార్టీ నుండి సస్పెండ్ చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింబాద్రి, సొసైటీ చైర్మన్ భూమయ్య, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, సురేష్, మైపాల్ రెడ్డి, ఆంజనేయులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

మహాజన సభకు వాటాదారులు తరలిరావాలి

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం నిర్వహించే సభకు వాటాదారులైన రైతులు భారీ సంఖ్యలో తరలిరావాలని సంఘం చైర్మన్ చాట్లవార్ గోపాల్ రైతులకు సభ్యత్వ రసీదులు అందజేస్తూ పిలుపునిచ్చారు. ద్వితీయ మహాసభలో ప్రత్యేకంగా 10 ఎజెండా అంశాలు ఆమోదించుకోవలసి ఉంటుందని వీటిలో ముఖ్యంగా ప్రభుత్వం మద్దతు ధర సోయా పంట కొనుగోలు కేంద్రాన్ని రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రారంభించుకోవడానికి ప్రత్యేకంగా తీర్మానించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి వాటాదారులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్టీయూ ధ్యేయం

- జిల్లా కార్యదర్శి కుశాల్

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ఉపాధ్యాయుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారమే పీఆర్టీయూ ధ్యేయమని, ఆ దిశగా సంఘం పనిచేస్తుందని ఆ సంఘం కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కుశాల్ అన్నారు. బుధవారం నసురుల్లాబాద్ మండల కేంద్రంలో పిఆర్‌టియు సంఘం ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను సన్మానించినట్టు తెలిపారు. ప్రస్తుతం అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా పాఠశాలలు అభివృద్ధి చెందడంతో విద్యార్థుల సంఖ్య పెరిగిందని తెలిపారు. 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం జరిగే విధంగా సంఘం కృషి చేస్తుందని అన్నారు. పెండింగ్లో ఉన్న మెడికల్, సరెండర్ బిల్లులు త్వరలో పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు. ఈ సమావేశంలో పలు టీచర్ల సమస్యల్ని పీఆర్టీయూ పరిష్కరించిందని అన్నారు. నసురుల్లాబాద్ మండలంలో ఉన్న పలు ఉపాధ్యాయులు పండరి గౌడ్, మౌనిక, జ్యోతి, గురుదాస్, అఫ్రోజ్ పాషా, సత్యవ్వను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగేశ్వరరావు, పీఆర్టీయూ అధ్యక్షుడు హన్మండ్లు, కార్యదర్శి చందర్ తదితరులు పాల్గొన్నారు.


సన్మానం పొందిన పలువురు ఉపాధ్యాయులు

పంటలను పరిశీలించిన ఏఈఓలు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని ధర్మరావుపేట, కుప్రియాల్ గ్రామాల్లో పత్తి, సోయాబీన్, వరి పంటలను వ్యవసాయ విస్తరణ అధికారులు భానోత్ శ్రీనివాస్, కళ్యాణి బుధవారం పరిశీలించారు. వరిలో ప్రస్తుతం కాండం తొలుచు పురుగు, పచ్చ పురుగు ఉధృతిని గమనించినట్టు తెలిపారు. దీని నివారణ కోసం క్లోరాంత్రి ప్రోనిల్ 0.5 పిచికారి లేదా తయోమితాక్సిన్ 1 గుళికలను చల్లుకోవాల్సిందిగా రైతులకు సూచించారు. వరి మడిలో నీరు నిలవకుండ చూడాలని ఏఈఓ కళ్యాణి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, మామిడి శ్రీమోహన్, ఒంటరి నాగరాజు, సామల సతీష్, గాండ్ల రాజు, సామల శ్రీనివాస్‌రెడ్డి, సాయిలు, బాణాల ప్రశాంత్‌రెడ్డి, రామ్ రాజ్‌రెడ్డి, కాసాని శంకర్, ఏలేటి రాకేష్, రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సీఐని సన్మానించిన గణేష్ మండలి సభ్యులు

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని శ్రీ కుమార్ గణేష్ మండలి మండపాన్ని సీఐ నరేష్ బుధవారం సందర్శించి దర్శించుకున్నారు. ఆయనకు కుమార్ గణేష్ మండలి చైర్మన్ సంతోష్ పటేల్ ఆధ్వర్యంలో మండలి సభ్యులు రఘు బాలు అన్నదాత సాయి పటేల్ తదితరులు కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. సన్మానించిన మండలి కమిటీ సభ్యులందరికీ సిఐ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

అక్రమ ఇంటి నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

- ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ మండల గౌరవ అధ్యక్షులు బిక్షపతి

నవతెలంగాణ-భిక్కనూర్

పట్టణ కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిర్మించిన బూర్ల వెంకటేశం ఇంటి నిర్మాణంపై పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని భిక్కనూరు ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ మండల గౌరవ అధ్యక్షులు బిక్షపతి తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. పట్టణ కేంద్రంలో ప్రముఖ ప్రైవేట్ పాఠశాలను నిర్వహిస్తూ వెంకటేశం కుమారుడు అందరికీ ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తి నిబంధనలు తుంగలో తొక్కి ఇంటిని నిర్మించడం సరికాదని అన్నారు. అధికారులు ఇంటి నిర్మాణంపై చర్యలు తీసుకొని ఫోటో, వీడియోగ్రాఫర్ సభ్యుడు శ్రావణ్ కుమార్‌కు న్యాయం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు లింబాద్రి, ప్రధాన కార్యదర్శి సమీర్, భిక్నూర్ మండల ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

నవతెలంగాణ-అర్మూర్



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారి

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి నలంద హైస్కూల్‌లో బుధవారం అగ్ని మాపక అధికారి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నీటిలో మునిగిన వారిని ఎలా కాపాడాలో జాగ్రత్త లు, అగ్ని, విద్యుత్‌తో ప్రమాదాల నుంచి మనల్ని ఏ విధంగా నివారించి ఎలా కాపాడాలో విద్యార్థులకు కండ్లకట్టినట్లు చేసి చూయించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు..

ఫ్రెష్, రెన్యువల్, ఉపకార వేతనానికై విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ కంఠేశ్వర్

2024 2025 విద్యా సంవత్సరములో జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలలో చదువుచున్న అర్హులైన బిసి ,ఇబి.సి. విద్యార్థిని, విద్యార్థులు రెనివల్ మరియు ఫ్రెష్ ఉపకారవేతనాకోసం http://telanganaepass.cgg.gov.in వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అబివృద్ధి అదికారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకొనుటకు: 1-09-2024 నుండి 31-12-2024 వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు. అర్హులైన బిసి, ఇబిసి విద్యార్థులు ఆన్లైన్లో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్స్, యాజమాన్యం అర్హులైన విద్యార్థులకు తెలిపిన వెబ్సైట్ నందు నిర్ణీత గడువులోగా ధరఖాస్తు చేసుకునేలా తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అట్టి దరఖాస్తులను వెంటనే సంబంధిత కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

ప్రతిభ కనపరిచిన ఇస్సాపల్లి పాఠశాల విద్యార్థులు

• అభినందించిన చైర్మన్


ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

ఇటీవల జరిగిన మండల స్థాయి ఆటల పోటీల్లో మండలంలోని ఇస్సాపల్లి పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. ఈ సందర్భంగా బుధవారం వ్యాయమ ఉపాధ్యాయులు రాజేష్‌ను ఆలూర్ సొసైటీ చైర్మన్ తంబూరి శ్రీనివాస్ మెమొంటోలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మునుముందు ఆటలలో మంచి ప్రదర్శన కనబరిచి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు డిసి ముత్తెన్న, ,ఉపాధ్యాయులు జగదీష్, శ్రీనివాస్ ,కృష్ణారెడ్డి, లింబాద్రి ,చిన్నయ్య, అరుంధతి, అర్పిత ,రాము తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న విద్యుత్ అధికారులు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో తరచూ విద్యుత్ సమస్య తలెత్తడంతో, పాఠశాల ఉపాధ్యాయినులు విద్యుత్ అధికారులకు సమస్యను వివరించారు. బుధవారం విద్యుత్ డీఈ హరిచంద్ నాయక్, ఏఈ సురేష్‌లు పాఠశాల పరిసర ప్రాంతంలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కోసం స్థలపరిశీలన చేశారు. రెండు నెలల్లోగా సమస్యను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. అప్పటి వరకు పాఠశాల దగ్గరలో ఉన్న మరో ట్రాన్స్‌ఫార్మర్‌తో విద్యుత్‌ను కొనసాగిస్తామని అన్నారు.ఇందులో భాగంగా పాఠశాల ఇంచార్జ్ అమల, వీడీసి అధ్యక్షులు, సభ్యులు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ


ఫోన్‌లో పోలీసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

గాజుల్ పేట బోయి గల్లీలో వినాయకుని విగ్రహం ధ్వంసం జరిగిన ఘటనా స్థలాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం చేతులు విరగగొట్టి కిరీటాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఇలాంటి దుశ్చర్యకు పాల్పడిన వారిని 24 గంటల్లో పట్టుకొని దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ఏసీపీతో ఫోన్‌లో మాట్లాడి ఆదేశించారు. గణపతి నవరాత్రులు ముగిసే వరకు పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు గస్తీ కాస్తూ ఎటువంటి అవంతరాలు జరగకుండా చూడాలని అన్నారు.అవసరమైన ప్రదేశాల్లో పోలీస్ భద్రత పెంచాలని పోలీస్ శాఖను ఆదేశించారు. కార్యక్రమంలో రెండవ టౌన్ ఎస్సై, 28వ డివిజన్ కార్పొరేటర్ ఇల్లందుల మమత ప్రభాకర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, నందు, గణేష్, మండప నిర్వాహకుడు శివరాత్రి సంతోష్, విశ్వహిందూ పరిషత్ నాయకులు ధాత్రిక రమేష్, బిజెపి నాయకులు ఆనంద్, హరీష్, బాబీ సింగ్ పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో బుధవారంఆర్డీవో రాజా గౌడ్ కు 11వేల రూపాయల చెక్కును జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వానికి తమవంతుగా ఆర్థిక సాయం అందించిన జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులను అభినందిస్తున్నామని అన్నారు. ఖమ్మంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన వారికి అండగా ఉండేందుకు తమ వంతుగా ఆర్థిక సాయం అందిస్తున్నామని జర్నలిస్ట్ కాలనీ అధ్యక్షులు సుంకే శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొక్కెర భూమన్న తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు సత్యనారాయణ గౌడ్, కొంతం రాజు తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో నూతన పీజీ అడ్మిషన్స్ జరుగుతున్న సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ పిడిఎస్‌యూ కమిటీ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అడ్మిషన్స్ కోసం గ్రామీణ ప్రాంతాల నుండి యూనివర్సిటీకి వచ్చే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అడ్మిషన్స్ పూర్తయ్యేంతవరకు పిడిఎస్‌యూ విద్యార్థి సంఘం సహాయ సహకారాలు అందిస్తుందని, యూనివర్సిటీ అధికారులు ఏదైనా ఇబ్బందులు గురి చేస్తే తమ దృష్టికి తీసుకు రావాలని, ఎటువంటి సహాయం కావాలన్నా సంప్రదించాలని అన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు ప్రిన్స్, రవీందర్, బిందు,రాకేశ్, మణికంఠ, రాకేశ్, సాయి ప్రకాష్ పాల్గొన్నారు.

బూత్ లెవెల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలి

• కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు పోలింగ్ బూత్ లెవెల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్ఎస్ఆర్ - 2025 లో భాగంగా బీఎల్ఓ లు ఇంటింటికి వెళ్లి బీఎల్ఓ యాప్ ద్వారా కుటుంబ సభ్యుల పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో నిర్ధారణ చేసుకోవడం జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఇంటింటి సర్వేకు తోడ్పాటును అందిస్తూ ఓటరు జాబితా పక్కాగా రూపొందేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. అవసరం ఉన్న చోట పోలింగ్ కేంద్రాలను విభజించడం, కొత్త వాటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాంటి పోలింగ్ స్టేషన్లను గుర్తిస్తే, వాటి వివరాలను తమ దృష్టికి తేవాలని సూచించారు. అక్టోబర్ 29న ఓటరు జాబితా డ్రాఫ్ట్ రోల్ ప్రకటించడం జరుగుతుందని, దానిని పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల పేర్లను జాగ్రత్తగా పరిశీలించాలని అన్నారు. ఈ ప్రక్రియ కోసం రాజకీయ పార్టీలన్నీ పోలింగ్ బూత్ ల వారీగా ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అక్టోబర్ 29 నుండి నవంబర్ 18 వ తేదీ లోపు రెండు పర్యాయాలు పోలింగ్ బూత్ స్థాయిలో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రాఫ్ట్ రోల్ లో ఏవైనా అభ్యంతరాలు ఉంటే స్పెషల్ క్యాంపెయిన్ సందర్భంగా దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి సవరించడం జరుగుతుందన్నారు. కాగా, ఓటరు జాబితాలో ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, మాజీ జెడ్పీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్సీలు, ఇతర ప్రముఖుల పేర్లు ఉన్నాయా, లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. 2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా పేరు నమోదు చేసుకునే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు చూడాలని కోరారు. అర్హులైన వారు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర రాజీవ్‌గాంధీ హనుమంతు

ఆస్పత్రి ఆవరణలో నీరు నిల్వకుండా చూడాలి

నవతెలంగాణ-కమ్మర్ పల్లి


నీరు నిలిచిన ఆస్పత్రి ఆవరన పరిశీలిస్తున్న ఎంపీడీవో

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ సందర్శించి పరిశీలించారు. డెంగ్యూ జ్వరాలతో ఆసుపత్రికి వస్తున్న రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ స్వామిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి ఆవరణను పరిశీలించారు. ఆస్పత్రి ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండడం పట్ల ఆస్పత్రి సిబ్బందిని ప్రశ్నించారు. వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులతో ఆసుపత్రి వచ్చే రోగులకు ఆస్పత్రి వద్ద పరిశుభ్రమైన వాతావరణం ఉండాలన్నారు. ఆస్పత్రి ఆవరణలో నీరు నిల్వ ఉంటే దోమల వృద్ధి చెంది ఆసుపత్రికి వచ్చే రోజులు ఇబ్బందులు పడతారన్నారు. ఆసుపత్రి ఆవరణలో నీరు నిల్వ ఉన్న చోట ఎంపీడీవో దగ్గరుండి మరి దోమలు చనిపోయేలా ఆయిల్ బాల్స్ వేయించారు. అనంతరం ఆస్పత్రి రికార్డులను పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన సేవలను అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే పసవాలు జరిగేలాగా సిబ్బంది గ్రామాల్లో గర్భిణీలకు అవగాహన కల్పించాలన్నారు.

ఇద్దరు న్యాయవాదుల మధ్య ఘర్షణ

• బార్ సెక్రెటరీ వసంత్‌కు గాయం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నిజామాబాద్ జిల్లా కోర్ట్ ఆవరణంలో ఇద్దరు న్యాయ వాదుల మధ్య ఘర్షణ జరిగింది. బార్ అసోసియేషన్ సెక్రెటరీ అయిన వసంత్ సీనియర్ న్యాయ వాది మీద సస్పెండ్ అయిన నవతే జగన్ న్యాయవాది చేయి చేసుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు బుధవారం ఉదయం నిజామాబాద్ కోర్టులో ఒకటో అంతస్థులో వరండాలోలో ఈ ఘటన జరిగింది. ఈ మేరకు బాధిత న్యాయవాది వసంత్ ఒకటో టౌన్ పోలీసులకు పిర్యాదు చేశారు. కోర్టు మూడో అంతస్థులో ఉన్న న్యాయవాది కొందరు యువకులు వచ్చి మరో న్యాయ వాది కోసం వాకబు చేశారు. అతను కోర్టులో కేసు వాదించడానికి లేదని బార్ కౌన్సిల్ నుంచి సస్పెండ్ అయ్యారని చెప్పారు. అప్పుడే వచ్చిన సదురు బహిష్కృత న్యాయవాది జగన్ ఆగ్రహం తో సీనియర్ న్యాయ వాది వసంత్ మీద చేయి చేసుకున్నారు. ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. పలువురు న్యాయ వాదులు జోక్యం చేసుకొని ఇద్దరికి సర్ది చెప్పారు. ఈ గొడవలో సీనియర్ న్యాయవాది వసంత్ గదవ భాగంలో గాయం అయింది. దీనితో ఆయన ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఒకటో టౌన్ పోలీసులకు పిర్యాదు చేశారు.


గాయపడ్డ న్యాయవాది వసంత్

గణపతి మండపాలవద్ద అన్నదానాలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/డిచ్‌పల్లి /భీంగల్‌రూరల్

మండల కేంద్రంలోని శ్రీ భాషిత జూనియర్ కళాశాలలో బుధవారం అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గణపతి పండుగను పురస్కరించు కొని కళాశాల విద్యార్థులకు ఈ అన్న వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ రాజశేఖర్ తెలిపారు. వినాయక పండుగను పురస్కరించుకుని కళాశాలలో అన్న వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు సుంకేట రవి, సిలివెరి సంజీవ్, మలావత్ సంతోష్, లెక్చరర్లు హన్మాండ్లు, సుమన్, సాయన్న శ్రీనివాస్, గజానంద్, శ్రీధర్, రంజిత్, రాజేష్, శృతి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

డిచ్ పల్లి.:ఇందల్ వాయి మండలంలోని ఎల్లారెడ్డి పల్లి, ఇందల్ వాయి గ్రామాలలో ఉషోదయ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్, ఫ్రీడం గణేష్ మండలి ఆధ్వర్యంలో బుధవారం వినాయకుని మండపంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

భీంగల్ రూరల్:మండలంలోని జాగిర్యాల గ్రామంలో సుభాష్ చంద్రబోస్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన సత్రాన్ని యూత్ సభ్యులు నిర్వహించారు. ప్రతి ఏటా గణపయ్య వద్ద అన్నదాన సత్రాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఏటా అన్నదాన దాతలు కుంట సతీష్, గాండ్ల మహేష్, చిన్నోళ్ల ఆనంద్, గాండ్ల శేఖర్ అని ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తెలిపారు.


కమ్మర్‌పల్లి :శ్రీభాషిత పాఠశాలలో..


డిచ్‌పల్లి మండలంలో..

ఏషియన్ యూనివర్సిటీ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థినిలు


నవతెలంగాణ-ఆర్మూర్


విద్యార్థులను సన్మానించిన ప్రిన్సిపాల్

పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో చదువుతున్న అజ్మీర ఇందు, లకావత్ రాణిలు ఏషియన్ యూనివర్సిటీ మహిళల సాఫ్ట్ బాల్ పోటీలకు భారత జట్టు తరపున ఎంపికైనట్లు కళా శాల ప్రిన్సిపల్ డా. ఎస్.చంద్రిక బుధవారం తెలిపారు. అక్టోబర్ 15 నుంచి 19 వరకు తైవాన్ దేశంలోని తైచుంగ్ లో జరగనున్న 4 వ ఏషియన్ యూనివర్సిటీ ఉమెన్ సాఫ్ట్ బాల్ ఏషియా కప్- 2024 పోటీలకు కళాశాల విద్యార్థులు ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఒలంపిక్స్‌లో పాల్గొని పతకాలు సాధించాలని ప్రిన్సిపల్ ఆకాంక్షించారు. కళాశాల విద్యార్థులు భారత జట్టుకు ఎంపికైనందుకు అజ్మీరా ఇందు, లకావత్ రాణిలను ప్రిన్సిపల్, అధ్యాపకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

నిజామాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా అంత రెడ్డి రాజారెడ్డి?

నవతెలంగాణ-కంఠేశ్వర్



నిజామాబాద్‌కు చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులు అంతరెడ్డి రాజరెడ్డి జిల్లా కేంద్ర గ్రంథలయ సంస్థ చైర్మెన్‌గా నియమితులు అయినట్లు తెలిసింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుంది. ప్రస్తుతం డిసిసిబి డైరెక్టర్ గా జిల్లా కాంగ్రెస్ నాయకుడిగా ఉన్న అంతరెడ్డి రాజారెడ్డి బోధన్ ఎమ్మెల్యే మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి ప్రధాన అనుచరుడు. అయన గత కొంత కాలంగా నామినేటేడ్ పోస్టును అశిస్తున్నారు. గతంలో నిజామాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పని చేశారు.నిజామాబాద్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మెన్‌గా డిసిసిబి డైరెక్టర్ గా పని చేశారు. ఇటివల పిసిసి చీఫ్ గా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియమితులైన తరువాత జిల్లాలొ పదవుల పందేరం కోనసాగుతుంది. ఇటివల కేశ వేణుకు నుడా చైర్మెన్ గా నియమించే ప్రతిపాధనలు ఓకే చేసింది. అంతరెడ్డి రాజారెడ్డి గత కొంతకాలంగా డిసిసిబి పీఠంపై కన్నేశారు. మొన్నటి వరకు నుడా చైర్మెన్ రేసులో నిలిచారు. కాని అనుహ్యంగా రాజారెడ్డిని జిల్లా కేంద్రగ్రంధలయ సంస్థ చైర్మెన్‌గా నియమించడం పార్టీలో కోత్త చర్చకు దారి తీసింది.

మెడికల్ షాపుల్లో అనుచిత వ్యాపార పద్ధతులు అరికట్టాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మెడికల్ షాపుల్లో అనుచిత వ్యాపార పద్దతులు అరికట్టాలని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డా పల్లె పాడు దామోదర్ అన్నారు. హైదరాబాద్‌లోని వెంగళరావు నగర్‌లోని తెలంగాణా ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ బి. యోగానందం ను కలిసిన దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షుడు డా. పల్లె పాడు దామోదర్, వినియోగదారుల రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి, ఏబీసీడబ్ల్యూసి జాతీయ మహిళా విభాగం అధ్యక్షురాలు దొంతి శిల్పా రెడ్డి, నిజామాబాద్ వినియోగదారుల సంక్షేమ సమితి అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడు వి.యస్.వర్మ, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, సంయుక్త కార్యదర్శులు గైని రత్నాకర్, గడప రవి కుమార్ రిజిస్ట్రార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మహారాష్ట్ర లో మాదిరిగా తెలంగాణా రాష్ట్రంలో ప్రతీ మెడికల్ షాపు ముందు " డిస్కౌంట్‌లు లేని వివరాలు, నాణ్యత " పోస్టర్ లు ప్రదర్శించాలని అన్నారు. ముఖ్యంగా తెలంగాణా రాష్ట్రంలోని హైదరాబాద్, సికింద్రాబాద్, వరంగల్ నిజామాబాద్ ప్రాంతాల్లోని మెడికల్ షాపుల్లో డిస్కౌంట్, ఆఫర్ల మందుల అమ్మకాలు, ఫార్మాసిస్టులు లేని మెడికల్ షాపులు మొదలగు అనుచిత వ్యాపార విధానాలు అరికట్టాలని కోరారు. మందుల కొనుగోలు లో ఫార్మసి చట్టాల ప్రాధాన్యత పై చైతన్య సదస్సులు నిర్వహించాలని వినియోగదారుల ప్రతినిధులు రిజిస్ట్రార్ కు విన్నవించారు.

బాధిత కుటుంబాలకు మానాల మోహన్ రెడ్డి పరామర్శ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

బాల్కొండ నియోజకవర్గంలో పలువురు బాధిత కుటుంబాలను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి బుధవారం పరామర్శించారు. కమ్మర్ పల్లి మండలంలోని నర్సాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త డాక్టర్ జనార్దన్ మరణించడంతో అతని కుటుంబాన్ని పరామర్శించారు. జనార్దన్ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామానికి చెందిన ఇప్ప పెద్ద గంగాధర్ కుటుంబాన్ని మానాల మోహన్ రెడ్డి పరామర్శించారు. మోర్తాడ్ మండల కేంద్రంలో ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు నీరజ్ తండ్రి అనారోగ్యానికి గురైనట్లు తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి ఆయన తండ్రి యొక్క ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. మోర్తాడ్ మండలం ధర్మోర గ్రామంలో రాజేందర్ రెడ్డి తండ్రి ఇటీవల మరణించడంతో ఆయనను పరామర్శించి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, సంజీవ్, గణేష్, రాకేష్, లింబద్రి, శేఖర్, మురళీ, ప్రదీప్, సంజీవ్, దేవేందర్, రాజేందర్, రాజేష్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ వైస్ ఎంపీపీ పూజలు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలో మత సామరస్యానికి ప్రతీకగా మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ బుల్లెట్ అక్బర్ ఖాన్, మండల మాజీ వైస్ ఎంపీపీ జితేందర్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

ఆర్డిఓ రాజా గౌడ్

నవతెలంగాణ-ఆర్మూర్

ఈ నెల 17న జరిగే గణేష్ శోభాయాత్ర, నిమజ్జనోత్సవం వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారి రాజా గౌడ్ బుధవారం సూచించారు. గణేష్ నిమజ్జనం కోసం పట్టణంలోని గుండ్ల చెరువు, మామిడిపల్లి చెరువు, పెర్కిట్ చెరువు, కోటార్మూర్ చెరువుల వద్ద 4 పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. ఆ మార్గంలో గుంతలను పూడ్చి వేయించామన్నారు. భారికేడ్లు, క్రేన్లను అందుబాటులో ఉంచామన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో టోర్నమెంట్‌కు పిట్లం విద్యార్థిని


జి. మహాలక్ష్మి

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 8వ తరగతి విద్యార్థిని జి.మహాలక్ష్మి రాష్ట్రస్థాయి ఖోఖో టోర్నమెంట్ పోటీలకు ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ సంజీవులు మాట్లాడుతూ.. ఈ నెల 9వ తేదీన పాల్వంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి ఖోఖో టోర్నమెంట్ పోటీలలో మహాలక్ష్మి మంచి ప్రతిభ కనబరచడంతో ఆమె సెప్టెంబర్ 13 నుంచి 15 వరకు ఖమ్మంలోని కల్లూర్ మినీ స్టేడియంలో జరిగే 34వ రాష్ట్రస్థాయి ఖోఖో సబ్ జూనియర్ పోటీలకు ఎంపికైనట్టు వివరించారు. ఆమె ఎంపిక పట్ల ఉపాధ్యాయ బృందం శాలువా పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవిసింగ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పండుగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

- సబ్ కలెక్టర్ వికాస్ మహతో

నవతెలంగాణ-బోధన్

పండగలను అన్నివర్గాల ప్రజలు శాంతియుతగా, ఐక్యతాభావంతో జరుపుకోవాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం సందర్భంగా మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో పోలీసులు, ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం, గణేష్ నిమజ్జన ఉత్సవాలు ఒకేసారి వస్తుండటంతో సమన్వయంతో మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరి మనోభావాలను పరిగణనలోకి తీసుకుని పండుగలు జరుపుకోవాలని అన్నారు. సమావేశంలో ఏసీపీ శ్రీనివాస్, తహశీల్దార్ విఠల్, ముస్లిం మతపెద్దలు ఉన్నారు.

రాత్రి సమయాల్లో ఇసుక రవాణ

- కలెక్షన్ కింగ్‌లుగా వీఆర్ఏలు
- మామూళ్ల ముసుగులో చోద్యం చూస్తున్న అధికారులు


ఇసుకను తీసుకువెళ్తున్న లారీ

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండలంలోని మంజీరా పరివాహక ప్రాంతాలైన ఖత్గాం, షట్లూర్, హస్గుల్, పుల్కల్ గ్రామాలకు చెందిన కొందరు ఇసుక మాఫియాగా ఏర్పడి ట్రాక్టర్ల ద్వారా అనుమతులు లేకుండా రాత్రి సమయంలో యథేచ్ఛగా ఇసుక రవాణా చేస్తూ ప్రభుత్వాదాయానికి గండి కొడుతూ లక్షల్లో ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నారు. అధికారులకు ముడుపులు ముట్టజెప్పి తమకు అడ్డు ఎవరు లేరనే ధీమాతో యథేచ్ఛగా ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేస్తూ తమ జీరో వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఖత్గాం, షట్లూర్, హస్గుల్, పుల్కల్, బిచ్కుంద గ్రామానికి చెందిన కొందరు ఇసుక మాఫియా ముఠాగా ఏర్పడి రోజు రాత్రి సమయాల్లో ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేస్తూ ప్రభుత్వ ఖజానాకు లక్షల్లో గండి కొడుతున్నారు.

కలెక్షన్ కింగ్‌లుగా బినామీ విఆర్ఏలు..

మండలంలో వయస్సు పైబడిన విఆర్ఏల స్థానంలో వారి వారసులమంటూ కొందరు బినామీ వీఆర్ఏలు రెవెన్యూ అధికారుల ఆదేశాలతో రాత్రి సమయంలో ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల వివరాలు సేకరించి ట్రాక్టర్ యజమానుల వద్ద డబ్బులను వసూలు చేస్తుండడం ఈ వ్యవహారం అంతా రెవెన్యూ అధికారులకు కనుసన్నల్లో జరుగుతున్నట్టు సమాచారం.

ట్రాక్టర్ల ద్వారా ఇసుక డంపులు లారీల ద్వారా తరలింపు..

రాత్రి అయిందంటే చాలు మంజీర పరివాహక ప్రాంతం నుండి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించి షెట్లూర్, ఖత్గాం, కుర్లా, సుల్తాన్ పేట్, పెద్ద ఎకరా గుట్టల్లో ఇసుక డంపులు వేసి జెసిబీ ద్వారా లారీల్లో లోడ్ చేసి జహీరాబాద్, నారాయణఖేడ్, కర్ణాటక రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు తరలించి లక్షల రూపాయలు అర్జిస్తున్నారు.

డబ్బులు ఇస్తేనే అనుమతులు.. లేకుంటే ట్రాక్టర్ల పై కేసులు..

అధికారులు తనిఖీలు చేపట్టే సమయంలో అధికారులకు ముడుపులు ముట్ట చెప్పిన ట్రాక్టర్లను వదిలివేసి ముడుపులు ఇవ్వని యజమానుల ట్రాక్టర్లను పట్టుకుని కేసులు నమోదు చేసి వారిపై ఒత్తిడి తీసుకువచ్చి ముడుపులు తీసుకుని నామమాత్రపు ఫెనాల్టీ విధించి వదిలి వేస్తున్నారు. అధికారులకు డబ్బులు చెల్లిస్తేనే అనధికారిక అనుమతులు ఇస్తున్నారని అధికారులు కలవకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను మాటువేసి పట్టుకొని కేసులు నమోదు చేస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. రోజు ఆయా గ్రామాలకు చెందిన ట్రాక్టర్ల ద్వారా రాత్రి సమయంలో ఇసుక రవాణా చేస్తున్న తనిఖీల పేరుతో వారానికి ఒకటి రెండు ట్రాక్టర్లపై నామమాత్రపు కేసులు నమోదు చేసి విడిచిపెడుతున్నారు. గత ఆరు నెలల క్రితం అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు అధికారులు చేసిన హడావుడి ప్రస్తుతం మామూళ్ల ముడుతుండడంతో అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకునే అధికారులే కరువయ్యారు.

ప్రభుత్వ ఆదాయానికి గండి..

ఇసుక అవసరం ఉన్నవారు డివిజన్ స్థాయి అధికారుల అనుమతితో ఒక్క ట్రాక్టర్ ట్రిప్పుకు రూ.920 చలాన్ రూపంలో ప్రభుత్వ ఖజానాకు జమ చేసి అధికారుల అనుమతులతో ఇసుక తీసుకువెళ్లాల్సి ఉంటుంది. దీనికి విరుద్ధంగా రాత్రి సమయాల్లో ఒక్క ట్రాక్టర్ మూడు ట్రిప్పుల చొప్పున ఇసుక రవాణా చేస్తున్నారు. రోజుకు లక్షల్లో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతూ ఉన్నది. వాల్టా చట్టం ప్రకారం పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లను మైన్స్ అధికారులకు సమాచారం అందించి ట్రాక్టర్లను వారికి అప్పజెప్పాలి. ఆర్డీవోకు సమాచారం అందించి ఫెనాల్టీలు విధించాలి. ఇసుక ట్రాక్టర్ల విషయం మొదటి దఫగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ దొరుకితే తహసీల్దార్ కనీసం అయిదు వేలు ఆపైన డబ్బులు జరిమానా విధించి చాలన్ రూపేనా ప్రభుత్వ ఖజానాకు జమ చేసి చాలన్ నంబరు, తేదీ, ట్రాక్టర్ యజమాని పేరు, ఆర్సి, డ్రైవర్ పేరు, లైసెన్స్ తదితర వివరాలు రిలీజింగ్ ఆర్డర్‌లో పొందుపరిచి రిలీజ్ చేయాల్సి ఉండగా పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లకు ఎలాంటి జరిమానా విధించకుండానే ముడుపులు తీసుకొని రెవెన్యూ అధికారులు ట్రాక్టర్లను వదిలివేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా జిల్లా పోలీసు అధికారులు ఈ ప్రాంతంలో ప్రత్యేకంగా నిఘాతోపాటు చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేసి ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరులుతున్న ఇసుక రవాణాను అరికట్టి ప్రభుత్వ ఖజానాకు గండి పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు మర్కల్ విద్యార్థి ఎంపిక


సిందం పూజ

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని మర్కల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సిందం పూజ అనే విద్యార్థి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 13వ తేదీన హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు వెళ్తున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిరణ్ ప్రసాద్, పిఈటి ఆస్మా బేగం, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, సహెందర్‌నాథ్, వెంకట్, శివప్రసాద్, నాగరాజు, చిన్న రాజయ్య తదితరులు అభినందించారు.

బాల గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని ఎల్బిఎస్ నగర్‌లో ఏర్పాటు చేసిన శ్రీ బాల గణేష్ మండలి వద్ద భక్తులకు బుధవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్మితేష్, సాత్విక్, సుమిత్, సాకేత్, నేహన్ రాజ్, వర్ధన్, చరణ్, సారథి, సాయి రోహిత్, కరణ్, సంకేత్, అమిత్, ధనుష్ పాల్గొన్నారు.

నీలాలో పోషకాహార వారోత్సవాలు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీలా గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహార వారోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, గర్భిణులకు సీమంతాలు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వం అందించే బాలమృతం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం చిన్నారులకు, గర్భిణీ బాలింత మహిళలకు పోషకాహారం అందించడానికి ముందుకు వచ్చిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి నెల చిన్నారుల బరువు ఎత్తును కొలిచి వారికి సరైన పౌష్టికాహారాన్ని అందజేస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, రాజశ్రీ, ఖతిజా బేగం, పర్వవ, స్రవంతి, మంజుల, ఆశలు అజ్మీరి, ప్రమీల, ఏఎల్ఎంఎస్‌సి కమిటీ సభ్యులు, ఐకెపి సభ్యులు, గర్భిణీ బాలింత మహిళలు పాల్గొన్నారు.

అద్దె కోసం దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణ కేంద్రంలో సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన 5 భవనాల అద్దె కొరకు నేటి నుంచి దరఖాస్తు చేసుకోవాలని సొసైటీ చైర్మన్ భూమయ్య తెలిపారు. బుధవారం పట్టణ కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సొసైటీ భవన అద్దె కొరకు రూ.50 వేలు అడ్వాన్స్, 5000 రూపాయల కిరాయి చెల్లించి రెండు సంవత్సరాల అగ్రిమెంట్ ఉంటుందన్నారు. సొసైటీ పరిధిలో 391 మంది రైతులకు 29 కోట్ల 32 లక్షల 34 వేల రూపాయల రుణమాఫీ జరిగిందని, కొత్తగా 185 మందికి 1 కోటి 38 లక్షల 62 వేల రుణాలు మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

నేడు మిగిలిన సీట్లకు స్పాట్ కౌన్సెలింగ్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

షెడ్యూల్డ్ కులాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈనెల 12వ తారీకు (నేడు) స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కౌన్సెలింగ్ నిజామాబాద్ జిల్లా ధర్మారంలో జరుగుతుందని, అర్హత ఆసక్తి గల విద్యార్థులు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సంబంధిత విద్యార్హత సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన విద్యార్థులకు నియమ నిబంధనల ప్రకారం మెరిట్ ఆధారంగా అదే రోజు తక్షణ ప్రవేశాలు కల్పించబడతాయని, ఆసక్తి అర్హత గల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఫలించిన పోరాటం..

- కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు
- బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజ్

నవతెలంగాణ-కామారెడ్డి

హైకోర్టు తీర్పుతో మూడు నెలల్లో కులగణన చేపట్టాలని ప్రభుత్వాన్ని ఆదేశించడం అన్ని బీసీ సంఘాల పోరాట ఫలితమేనని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజ్ తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బీసీ కులగణన చేపట్టాలంటూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హైకోర్టులో వేసిన పిటిషన్ ఆధారంగా హైకోర్టు తీర్పు ఇవ్వడంతో జాజుల శ్రీనివాస్ పోరాటం ఫలించిందని పేర్కొన్నారు. కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు.

గణేష్ మండపాల వద్ద అన్నదానం

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పలు గ్రామాల్లో గణేష్‌ల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి శివారులోని గాయత్రి షుగర్ ఫ్యాక్టరీలో, పద్మాజివాడీ గ్రామంలోని సిద్ధు వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పద్మాజివాడీ ఎక్స్ రోడ్డులోని మిత్ర గణేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదట గణేష్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

పిసిసి అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ మండల నాయకులు


పిసిసి అధ్యక్షుడిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రామారెడ్డి

నూతన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను మండల నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని మహేష్ కుమార్ గౌడ్ సూచించినట్లు తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక కార్యకర్తకు న్యాయం జరిగేలా చూడాలని నాయకులు పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను కోరగా.. కష్టపడిన వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందని హామీనిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గీరెడ్డి మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డినాయక్, రఘోత్తమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుల్కల్ సొసైటీని తనిఖీ చేసిన అధికారులు


రికార్డులను తనిఖీ చేస్తున్న అధికారులు

నవతెలంగాణ-బిచ్కుంద

మండలంలోని పుల్కల్ రైతు సహకార సంఘం కార్యాలయాన్ని మానిటరింగ్ అధికారి లక్ష్మీనారాయణ సందర్శించి రికార్డులను బుధవారం తనిఖీ చేశారు. ఎరువుల గోదాం, వాటి రికార్డులు రుణాలు, రికవరీలు, రుణాలపై వచ్చిన వడ్డీలను పరిశీలించి రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రుణమాఫీ సమస్యలపై రైతులకు సూచనలు ఇవ్వాలని రైతులకు ఇబ్బంది కలగకుండా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఎప్పటికప్పుడు రికార్డులను సక్రమంగా ఉంచాలని రైతులు తీసుకున్న ఎరువులు, విత్తనాల బిల్లులు తప్పక ఇవ్వాలని అన్నారు. ఆయన వెంట స్టాక్ వెరిఫికేషన్ అధికారి అబ్దుల్ అలీమ్, చైర్మన్ రామకృష్ణారెడ్డి, సీఈఓ సాయిప్రకాష్, సిబ్బంది తదితరులున్నారు.

విద్యుత్ సరఫరాపై విద్యార్థులకు అవగాహన



మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(జేసీ) విద్యార్థులకు విద్యుత్ వినియోగం, సరఫరా, యంత్రాల పనితీరుపై కంప్యూటర్ టీచర్ శాంతి విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. బోధన్ మండలం బెల్లాల్ సబ్ స్టేషన్‌లో విద్యార్థులను సబ్ స్టేషన్‌కు తీసుకెళ్లి అవగాహన కల్పించారు. విద్యుత్ సరఫరాపై, యంత్రాలను ఏఈ నరేందర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతినెల విద్యార్థులకు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా యంత్రాల పనితీరుపై అవగాహన కల్పిస్తామని కంప్యూటర్ టీచర్ శాంతి తెలిపారు.

పాఠశాల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

- మండల విద్యాధికారి రామస్వామి


మాట్లాడుతున్న మండల విద్యాధికారి

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఆయా పాఠశాలలో ఉన్న సమస్యల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని మండల విద్యాధికారి రామస్వామి ప్రధానోపాధ్యాయులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రంలో మండల విద్యాధికారి రామస్వామి ఆధ్వర్యంలో మండలంలో ఉన్న అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ యూ డైస్ ప్లస్ గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కోఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్, సీఆర్పీలు పాల్గొన్నారు.

ఓటరుజాబితాలో మార్పులు, చేర్పులు పూర్తి


సమావేశంలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-రెంజల్

రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గత వారం రోజులుగా గ్రామ కార్యదర్శులు ఓటర్ జాబితాలోని మార్పులు చేర్పులు పూర్తి చేశారని, ఓటర్ లిస్ట్ డ్రాప్ పబ్లికేషన్ కోసం సిద్ధం కావాలని ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, పాలనాధికారి హెచ్.శ్రీనివాస్, రఫీ హైమద్ గ్రామ కార్యదర్శులకు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో గణేష్ నిమజ్జనాన్ని పురస్కరించుకొని ప్రతి గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ గ్రామంలోని ఏర్పాట్లను చేయాలని సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు పరిసరాల పరిశుభ్రత ఫాగింగ్ ప్రతి గ్రామంలో సాయంత్రం చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గణేష్ నిమజ్జన ఉత్సవాల సందర్భంగా గ్రామ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు రాజేందర్‌రావు, శ్రీకాంత్, మహబూబ్ అలీ, రాఘవేందర్‌గౌడ్, సిహెచ్.సాయిలు, నవీన్, రాణి, శీభ, సునీల్ యాదవ్, శివకృష్ణ, సలాం, రాజు, వెంకటరమణ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్లను

పరిశీలించిన సబ్ కలెక్టర్, ఏసీపి


మాట్లాడుతున్న సబ్ కలెక్టర్, ఏసీపి

నవతెలంగాణ-బోధన్

వినాయక నిమజ్జనానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులు దృష్టి సారించారు. గణేష్ నిమజ్జనం ఏర్పాట్లకు సంబంధించిన రూట్‌మ్యాప్‌ను బుధవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఎసిపి శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. గణేష్ నిమజ్జనం కోసం అధికారులు చేపట్టవలసిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సబ్ కలెక్టర్ అధికారులతో చర్చించారు. గణేష్ నిమజ్జనం చేసే పసుపు వాగుతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇతర ప్రాంతాలను పరిశీలించారు. నిమజ్జన ప్రాంతాలలో తీసుకోవలసిన జాగ్రత్తలను చర్చించారు. ఆయన వెంట బోధన్ తహసీల్దార్ విట్టల్, మున్సిపల్ కమిషనర్ వెంకట్ నారాయణ, సీఐ వెంకటనారాయణ, రూరల్ సీఐ నరేష్, కౌన్సిలర్ తూము శరత్‌రెడ్డి, విద్యుత్‌శాఖ, ఆర్అండ్‌బి శాఖ అధికారులున్నారు.

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మృతి



నవతెలంగాణ-పిట్లం

మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగండ్ల బాల్‌రెడ్డి మంగళవారం రాత్రి ఆయన స్వగృహంలో మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఆయన అంత్యక్రియలు మండల కేంద్రంలోని ఫామ్‌హౌస్‌లో నిర్వహించగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల ప్రతినిధులు, పలు శాఖల అధికారులు పాల్గొని అంతిమ వీడ్కోలు పలికారు. కాగా జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అంత్యక్రియల్లో పాల్గొని బాల్‌రెడ్డి పాడెను మోశారు. ఆయన మృతి పట్ల కుటుంబీకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు.

ఉపాధ్యాయురాలు రజిత జ్ఞాపకార్థం పెన్నులు, నోటుబుక్కులు పంపిణీ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీలా ప్రైమరీ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో 2017 సెప్టెంబర్ 7న రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రజిత అనే ఉపాధ్యాయురాలు జ్ఞాపకార్థం ఆమె భర్త బి.విజయ్ ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు పెన్నులు, నోటుబుక్కులను, బిస్కెట్ ప్యాకెట్లను బుధవారం పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం ఈ పాఠశాలకు వచ్చి ఆయన విద్యార్థులకు పెన్నులు, నోటు పుస్తకాలు అందజేస్తున్నట్టు ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ తెలిపారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఈ.శంకర్, ఉపాధ్యాయులు జలంధర్‌గౌడ్, ప్రవీణ్, లింగన్న, సంతోష్, ఉర్దూ మీడియం పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న పలువురు

ప్రభుత్వాసుపత్రిలో కంటి వైద్య పరీక్షలు

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి బుధవారం నిర్వహించే కంటి వైద్య పరీక్షలలో భాగంగా 40 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్టు కంటి వైద్య నిపుణులు రవీందర్ పాటిల్ తెలిపారు. 10 మందికి మోతిబిందు సమస్య ఉన్న కారణంగా జిల్లా ప్రభుత్వాసుపత్రికి పంపించనున్నట్టు వివరించారు. కంటి సమస్యతో బాధపడుతున్న వారు వైద్యుల సూచనలు, సలహాలు పాటించాలని తెలిపారు.

రోడ్డు పనులను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి


రోడ్డు పనులను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని నాగన్నగారి బావి రోడ్డు పనులను మండల ప్రత్యేక అధికారి సురేందర్ బుధవారం పరిశీలించారు. చారిత్రక కట్టడమైన నాగన్నగారి బావి పునర్నిర్మాణం పనులు ఇన్ఫోసిస్ సంస్థ ముందుకు వచ్చి చేపడుతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మట్టి రోడ్డు పనులు వేగవంతంగా చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈయన వెంట మండల అభివృద్ధి అధికారి నరేష్, ఎంపీఓ మలహరి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బుర్ర నారాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.